

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## 400 రోజులు, 4000 కిలోమీటర్లు


పాదయాత్రలోని
మీ ఫోటోలను
మీ ఫోనులో పొందండి
ఈ కోడ్‌ను స్కాన్ చేసి మీ ముఖాన్ని నమోదు చేయండి
096862 96862 YuvaGalam.com






# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

టీడీపీ అధికారంలోకి రాగానే.. తల్లికి వందనం పేరుతో పిల్లలందరి చదువుకు ఆర్థిక సాయం చేస్తాం. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఏటా రూ.15 వేలు ఇస్తాం. మహిళల కోసం మహాశక్తి కార్యక్రమం ప్రకటించాం. పేద కుటుంబాలకు ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం.. అవసరమైతే మరో సిలిండర్ కూడా ఉచితంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. - నారా చంద్రబాబునాయుడు

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం:
**2690 కి.మీ.**

30-8-2023
నడిచిన దూరం:
**20.8 కి.మీ.**

## 200 రోజుల అకుంఠిత దీక్ష 'యువగళం'

# 'లోకప్రియ' నాయకుడు లోకేష్

- యాత్ర విజయంపై అనుమానాలు పటాపంచలు
- ఊహించిన దానికంటే ఘన విజయం
- వినూత్న రీతుల్లో ప్రజలతో మమేకం
- యాత్ర సృష్టించిన ప్రభంజనమే ప్రజా మద్దతుకు తార్కాణం
- స్వయంప్రకాశిత నాయకునిగా లోకేష్ ఆవిర్భావం
- తెదేపా భావి నాయకత్వ ప్రశ్నకు దొరికిన సమాధానం

4



## ఉచితంగా నాలుగో సిలిండర్ ఇచ్చే ఆలోచన: చంద్రబాబు

- మహాశక్తితో మహిళా సాధికారత
- దసరా రోజు పూర్తిస్థాయి మేనిఫెస్టో
- మగవారితో సమానంగా మహిళలు పోటీపడాలి

2



### బస్ షెల్టర్ కట్టడం చేతకానోడు..

## మూడు రాజధానులు, పోలవరం కడతాడా?

- తిరుమలను పునరావాస కేంద్రం చేశారు
- తల్లి, చెల్లి నమ్మని నిన్ను జనం నమ్మాలా?
- జే-బ్రాండ్స్‌తో జనం రక్తం తాగుతున్న జగన్
- పోలవరం, చింతలపూడి పూర్తిచేసేది మేమే
- అవినీతి విషనాగులు ఎలీజా, బాలరాజు
- జంగారెడ్డిగూడెం బహిరంగసభలో లోకేష్

6



### అలనాటి స్ఫూర్తితో ...

## చైతన్యం కలిగించిన తెదేపా ఇసుక సత్యాగ్రహం

- రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులు తెదేపా ఆందోళనలు, నిరసనలు
- 67 ఇసుక రీచ్‌ల ప్రాంతాల్లో ఉద్యమం
- నిన్న పలువురు అగ్రనేతల గృహ దిగ్బంధం

8



లోపలి పేజీల్లో..


పోలీసుల వైఫల్యం వల్లే టీడీపీ కార్యకర్తలపై దాడులు: చంద్రబాబు 2

హలో విక్రమ్.. స్మైల్ అన్న ప్రజ్ఞాన్ 2

పల్నాడును వల్లకాడు చేస్తున్న జగన్‌రెడ్డి: కొల్లు 8

మహిళల ఆత్మగౌరవానికి ఆరాటపడేది చంద్రబాబే: అనిత 9

# ఉచితంగా నాలుగో సిలిండర్ ఇచ్చే ఆలోచన: చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలోని మహిళలకు ఇంతకు ముందు ప్రకటించిన ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లకు అదనంగా నాలుగో సిలిండర్ కూడా ఇచ్చేందుకు యోచిస్తున్నట్లు టీడీపీఅధినేత నారా చంద్రబాబునాయుడు వెల్లడించారు. టీడీపీ ప్రకటించిన మహాశక్తి పథకంతో మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు జరిగాయి. తొలుత రాష్ట్ర ప్రజలందరికీ చంద్రబాబు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి కవచాన్ని ఆవిష్కరించారు. మహానాడు సందర్భంగా మహిళలకోసం ప్రకటించిన 4 పథకాల లోగోలు ముద్రించి ఈ మహాశక్తి కవచాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ దసరా పండుగ రోజున పూర్తిస్థాయి మేనిఫెస్టో విడుదల చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల ఆప్యాయతకు రాఖీ పండుగ నిదర్శనమ న్నారు. ఇంత మంది మధ్య రాఖీ పండుగ జరుపుకోవడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నా. భారతీయ సంస్కృతి చాలా విశిష్టమైనది... ఉన్నతమైనది. పిల్లల కోసమే బ్రతికే ప్రజలు మన భారతీయులు. తల్లిదండ్రులందరూ తమపిల్లలగురించి.. వారి భవిష్యత్ గురించి ఆలోచిస్తారు. పిల్లల చదువులు, వారి అవసరాల కోసమే తల్లులు తపిస్తారు. ప్రతి తల్లితాను భోజనం చేయకపోయినా..పిల్లలకు ముందు పెట్టాలి అని భావిస్తుంది. అందుకే నేడు అమెరికాలో కూడా మన సంస్కృతిని ఇప్పుడు అంతా మెచ్చుకుంటున్నారని చెప్పారు.

**దూరదృష్టితో ప్రకటించిన పథకం మహాశక్తి**

తెలుగుదేశం ప్రకటించిన మహాశక్తి పథకం అనేది ఎంతో దూరదృష్టితో ఆలోచించిన కార్యక్రమం అని చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అవసరాలను గుర్తించి అందుకనుగుణంగా నిర్ణయాలు తీసుకునే పార్టీ తెలుగుదేశం. 1986లోనే ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పిస్తూ చట్టం చేశారు. మహిళల కోసం ప్రత్యేకంగా పద్మావతీ యూనివర్సిటీ పెట్టిన పార్టీ తెలుగుదేశం. ఆడపిల్ల పుడితే బాలికా సంరక్షణ పథకం కింద నాడు పుట్టగానే రూ.5 వేలు డిపాజిట్ చేశాం. దీంతో ఆడపిల్లలకు ఎంతో మేలు జరిగింది. రాజకీయాల్లో మహిళల పాత్ర ఇంకా పెరగాల్సిన అవసరం ఉంది. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం టీడీపీ పోరాడుతుంది. నిలబడుతుంది. మహిళ మగవారితో సమానంగా పోటీపడే పరిస్థితి రావాలి. ఆడబిడ్డలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో 33 శాతం రిజర్వేషన్లు పెట్టాం. దీంతో మహిళలు ఎంతో లబ్ది పొందారు. దీని వల్ల మహిళలు సంపాదించారు. వరకట్నం అనే సమస్య పోయింది. ఒక ప్రభుత్వ పాలసీ ద్వారా ఆడబిడ్డల జీవితాలు మార్చాం. అదీ తెలుగు దేశం ముందుచూపు. ఆర్టీసీ బస్సుల్లో మహిళా కండక్టర్లు విధానం తీసుకు వచ్చింది టీడీపీ. ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం కోసం డ్వాక్రా సంఘాలు పెట్టాం. భర్త, తండ్రి, పిల్లలపై మహిళలు ఆధారపడకుండా డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల జీవితాలు మార్చాం. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే బడికి వెళ్లే ఆడపిల్లలకు సైకిళ్లు ఇచ్చాం. అబ్బాయిలకు పోటీగా మేమే నిలబడతాం అని పిల్లలు చదువుకోవాలని వారికి సైకిళ్లు ఇచ్చాం. ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు కట్టించిన పార్టీ టీడీపీ. మహిళలు వంట ఇబ్బందులు పడుతుంటే... అవి చూసి దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్‌లు ఇచ్చాం. మహిళల కోసం 10 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేశాం. సామూహిక శీమంతాలు పెట్టిన పార్టీ తెలుగు దేశం పార్టీ. ఒక అన్నగా నాడు శీమంతాలు నిర్వహించాం. ఆడబిడ్డలకు పెళ్లి కానుకఅందించాం.తల్లికి వందనం అని పిల్లలతో తల్లి కాళ్లు కడిగించాం.మన సంస్కృతి సంప్రదాయాల కోసం ఇవన్నీ చేశాం. ఇవన్నీ ఎవరో చెపితే.... చెయ్యలేదు. మీరు పైకి రావాలి అని చేశాను. ఇప్పుడు మళ్లీ మహాశక్తి అనే కార్యక్రమం ప్రకటించాను. మహాశక్తి పథకంలో తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ రూ.15వేలు ఇస్తాం. పిల్లల భవిష్యత్, జనాభా నిర్వహణ కోసం ఈ పథకం రూపకల్పన చేశాను. భూమి, డబ్బు కాదు... మనిషి అనేవాళ్లు ఆస్తిగా ఉండాలి. అదే నా ఆలోచన. ఆడబిడ్డ నిధి కింద ఒక్కో మహిళకు రూ.1500 నెలకు ఇస్తాం. పీ 4 విధానంతో పేదల జీవితాలు మార్చవచ్చు. నాడు పీ 3 విధానంతో అనేక మార్పులు వచ్చాయి. అప్పుడు ఆ స్ఫూర్తితోనే పబ్లిక్, ప్రైవేటు, పీపుల్, పార్టనర్ షిప్ (పీ 4) విధానం ప్రకటించాం. దీంతో పేదల జీవితాల్లో పెను మార్పులు తీసుకురావచ్చు. ముందు పేదరికం నుంచి ఆ వర్గాలను బయటకు తీసుకువస్తాను. మహిళలకు ఇంటి నిర్వహణలో ఆర్థిక ఇబ్బందులు తగ్గించడానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తాం అని ప్రకటించాను. అవసరం అయితే ఇంకో సిలిండర్ అదనంగా ఉచితంగా ఇద్దాం.




మహిళలకు ఉచితంగా ప్రయాణం చేయడానికిఉచిత బస్సు ప్రయాణం హామీ ఇచ్చాం. ఎన్టీఆర్ ఆత్మ గౌరవం ఇస్తే...నేను ఆత్మస్థైర్యం ఇచ్చాను. దీనితోనే మహిళలు అద్భుతాలు సృష్టించే అవకాశం ఉంది. గట్టి సంకల్పంతో అనుకుంటే ఏదైనా అయిపోతుంది. తెలుగు దేశం గెలవాలి అని గట్టి సంకల్పం చేయిండి. మీ మహిళల జీవితాలు మార్చే బాధ్యత నాది. జగన్ అసమర్థత వల్ల ఆయన సొంత నియోజకవర్గంలో 5వేల ఎకరాల పంటలు ఎండిపోయాయి. అందుకే అంటున్నా మనది ముందు చూపు... జగన్ ది దొంగ చూపు. తెలుగు ఆడబిడ్డలను శక్తివంతమైన మహిళలుగా మార్చడమే నా లక్ష్యం. మహిళలందరూ తనను ఆశీర్వదించాలని చంద్రబాబు కోరారు.



## పోలీసుల వైఫల్యం వల్లే గొట్టిపాళ్లలో టీడీపీ కార్యకర్తలపై దాడులు: చంద్రబాబు

### బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని పార్టీ నేతలకు సూచన



అమరావతి: పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గొట్టిపాళ్ల గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై విచక్షణా రహితంగా, మారణాయుధాలతో జరిగిన దాడిని పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తీవ్రంగా ఖండించారు. ప్రస్తుతం మాచర్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై జిల్లా నేతలను అడిగి సమాచారం తెలుసుకున్నారు. దాడుల్లో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని పార్టీ నేతలకు చంద్రబాబు నాయుడు సూచించారు.

గ్రామంలో వైసీపీ గూండాలు ఇళ్లపై పదిగంటల తరబడి మారణహోమం సృష్టిస్తుంటే నివారించలేక పోవడం పోలీసుల వైఫల్యం కాదా అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. పల్లెల్లో హింసా రాజకీయాలు చేస్తున్న వైసీపీ నేతలకు పోలీసుల మద్దతే ఈ తరహా ఘటనలకు కారణం అని చంద్రబాబు నాయుడు మండిపడ్డారు.

## 'హలో విక్రమ్... స్మైల్' అన్న ప్రజ్ఞాన్ రోవర్

- ల్యాండర్ విక్రమ్ ఫోటో తీసిన రోవర్
- చంద్రునిపై సాఫీగా కొనసాగుతున్న ప్రజ్ఞాన్ పరిశోధనలు




చంద్రుని దక్షిణ ఉపరితలంపై సాఫీగా దిగిన వారం రోజుల తరువాత ప్రజ్ఞాన్ రోవర్ బుధవారం నాడు విక్రమ్ ల్యాండర్ ఫోటో తీసి పంపించింది. ఆ సమయంలో... హలో విక్రమ్. స్మైల్ అని ప్రజ్ఞాన్ అన్నట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిన్న ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటిదాక రోవర్ కదలికల ఫోటోలను విక్రమ్ పంపిస్తుండగా... మొదటి సారిగా విక్రమ్ ఫోటోలను రోవర్ నిన్న పంపించింది. రోవర్ పంపిన నలుపు, తెలుపు ఫోటోలో ఆరు కాళ్లతో సహా విక్రమ్ ల్యాండర్ చిత్రం స్పష్టంగా కన్పించింది.

చంద్రయాన్ -3 మిషన్‌కు సంబంధించిన ఈ ఫోటోను ప్రజ్ఞాన్ రోవర్ తన నావిగేషన్ కెమేరాతో పంపినట్లు ఇస్రో తెలిపింది. ఇప్పటి వరకు రోవర్ చంద్రుని ఉపరితలానికి సబంధించి పలు కీలక సమాదారాన్ని అందజేసింది.

చంద్రుని దక్షిణ ధృవ ఉపరితలం నిర్మాణానికి సంబంధించిన వివరాలు ఇందులో ఉన్నాయి. అక్కడ సల్ఫర్ (గంధకం) ఆక్సిజన్‌తో పాటు అల్యూమినియం, క్యాల్షయం, ఇనుము, క్రోమియం, టిటానియం, మాంగనీస్, సిలికాన్ వంటి ఖనిజాలు ఉన్నట్లు తెలిపింది. అక్కడ హైడ్రోజన్ ఉందా అనే అంశంపై పరిశోదన సాగుతోంది. ప్రజలు అనుకున్నట్లు చంద్రుడు అంత చల్లగా ఉండదని ఉపరితలంపై 70 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు వేడి ఉంటుందని మూడు అంగుళాలు క్రిందకు దిగితే మైనస్ 10 డిగ్రీల సెంటీగ్రేడ్ చల్లగా ఉంటుందని తెలియజేసింది.

## 200 రోజుల అకుంఠిత దీక్ష 'యువగళం'

# 'లోకప్రియ' నాయకుడు లోకేష్

- యాత్ర విజయంపై అనుమానాలు పటాపంచలు
- ఊహించిన దానికంటే ఘన విజయం
- వినూత్న రీతుల్లో ప్రజలతో మమేకం
- యాత్ర సృష్టించిన ప్రభంజనమే ప్రజా మద్దతుకు తార్కాణం
- స్వయంప్రకాశిత నాయకునిగా లోకేష్ ఆవిర్భావం
- తెదేపా భావి నాయకత్వ ప్రశ్నకు దొరికిన సమాధానం



అచిరకాలంలోనే మన కళ్లెదుట ఎంతటి మార్పు.. సవాళ్లతో కూడిన రాజకీయ యవనికపై దాదాపు పదేళ్ల క్రితం తొలి అడుగులు వేసి, ఒకసారి మాత్రమే శాసనమండలి సభ్యునిగా ఉండి, తెలుగుదేశం పార్టీ అధినేత, దీర్ఘకాలిక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కుమారుడిగా గుర్తింపు ఉన్న నారా లోకేష్. నేడు స్వయం ప్రకాశితుడై బాసిల్లుతున్నారు.

40 ఏళ్ల పిన్న వయసులో రాష్ట్ర వ్యాప్తంగా 400 రోజుల్లో 4,000 కిలో మీటర్ల దూరం నడిచి ప్రజలతో మమేకమై వారు పడుతున్న కష్ట నష్టాలను సమగ్రంగా అవ గాహన చేసుకోవడానికి 'యువగళం' పేరి ట పాదయాత్ర చేస్తానని గత సంవత్సరం చివరిలో లోకేష్ ప్రకటించినప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు. ఇంటా, బయట పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అప్ప టిదాక ప్రజలకు అర్థమైన లోకేష్ ఇంతటి బృహత్ ప్రయత్నాన్ని నెరవేర్చగలరా? అంతటి పట్టుదల, శక్తి, సహనం అయనలో ఉన్నాయా అని పలువురు బహిరంగంగా, మరికొందరు లోలోపలే అనుమానాలు వ్యక్తం చేశారు. అధికారపార్టీ వారైతే లోకేష్‌కు భంగపాటు తప్పదని అనడంతో పాటు అయన పాదయాత్ర విఫలం కావాలని కూడా కోరుకున్నారు.

### అంచనాలకు మించి విజయం

పలు అనుమానాల నేపథ్యంలో,పెద్ద అంచనాలు లేకుండా ప్రారంభమైన లోకేష్ యువగళం యాత్ర మొదటి కొద్ది రోజుల్లోనే తన ప్రభావాన్ని చూపిం ది. అనుమానాలు వ్యక్తం చేసినా.. విజయాన్ని కోరుకున్నవారు ఆనందభరితులయ్యారు. లోకేష్ వైఫల్యం కోరుకున్నవారు మాత్రం తీవ్ర భంగపాటుకు గురయ్యారు. యువగళం యాత్రను అడ్డుకోవాలని మొదట్లో శతవిధా ల ప్రయత్నించిన రాజకీయ ప్రత్యర్థులు చేతులెత్తేశారు.

ఈ సంవత్సరం జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పం నుండి ప్రారంభమైన యువగళం యాత్ర నేటికి 200 రోజులు పూర్తి చేసుకోనుంది. మొదటి రోజు నుండి దిన దినం ప్రజాదరణను పెంచుకుంటూ ఒక ప్రభంజనంలా మారి సాగుతోంది. ఇదొక సాహస విజయ గాథగా ఇప్పటికే రాష్ట్ర రాజకీయ చరిత్ర పుటల్లో స్థానాన్ని సంపా దించుకుంది. రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయంగా ముద్ర వేయటమే కాక.. పరిణితి, పటిమలతో కూడిన ఒక నాయకునిగా నారా లోకేష్ ఆవిర్భావానికి ఇప్పటిదాకా సాగిన యువగళం యాత్ర అద్దం పట్టింది.

సహజమైన తొలిఅడుగుల తడబాటులతో రాష్ట్ర ప్రజలకు పరిచయమైన లోకేష్ ఈ 7 నెలల తరువాత నిర్ద్వంద్వంగా లోక ప్రియమైన నాయకుడిగా ఆవిర్భవించారు. ఇది ఒక ఆహ్వానించదగిన రాజకీయ పరిణామం.

### కరిస్మాటిక్ లీడర్‌గా లోకేష్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో మొదలై నేటి వరకు సాగిన రాజకీయ చరిత్రలో అత్యంత ప్రజాకర్షక, సమ్మోహన శక్తి కలిగిన నాయకుడిగా స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రసిద్ధిగాంచారు. అయనను కరిస్మా టిక్ లీడర్‌గా అభివర్ణిస్తారు. ప్రముఖ జర్మన్ సామాజిక శాస్త్రవేత్త మాక్స్ వెబర్ నిర్వచనం ప్రకారం.. ఇతరులలో లేనటువంటి కొన్ని అసాధారణ లక్షణాలు కలిగి ఉండి, వాటి ఆధారంగా ప్రజల అభిమానాన్ని, విశ్వాసాన్ని, విధేయతను పొందగలిగే వారిని కరిస్మాటిక్ నాయకులంటారు.

సహజ సుందర రూపం, తెలుగు సినిమారంగంలో పలు సామాజిక, పౌరాణిక పాత్రలలో జీవించి అయన సాధించిన ఘన విజయాలు, అద్భుతమైన వాగ్పటిమా శక్తులతో ప్రజలను కట్టివేయగల ఎన్టీఆర్ అసమాన్య సమ్మో హన నాయకుడిగా చరిత్ర పుటలకెక్కారు. ప్రజలకోసం నిరంతర శ్రమ, సంక్షేమ, అభివృద్ధి సమన్వయాలతో, దార్శనికతతో కూడిన సమర్థ పాలనను అందించి చంద్రబాబు ప్రజల విశ్వాసాన్ని పొందగలిగారు.

యువకుడైన నారా లోకేష్.. ఎన్టీఆర్, చంద్రబాబుల దీర్ఘకాలిక నేపథ్యం లేకున్నా యువగళం యాత్రతో అనతికాలంలోనే రాష్ట్ర ప్రజలకు ప్రీతి పాత్రుడైవారి ఆశయాల సాధనకు ఒక బలమైన ఆయుధంగా భారీ స్థాయి లో ప్రజావిశ్వాసాన్ని చూరగొని ఒక బలమైన నాయకునిగా రూపొందారు. ఈ 200 రోజులుగా యువగళం పాదయా త్రలో లోకేష్ తన వ్యక్తిత్వానికి సంబంధించిన పలు అంశాలను ఆవిష్కరించి ప్రజామోదం పొంది సమ్మో హన శక్తి కలిగిన నాయకునిగా రాష్ట్రరాజకీయాల్లో తనస్థాయిని స్థిరపర చుకున్నారు. లోకేష్‌ను కరిస్మాటిక్ లీడర్‌గా అభివర్ణించటంలో ఎటువంటి అతిశయం లేదు.

### లోకప్రియత్వం

పెద్ద అంచనాలు లేకుండా ప్రారంభమై యువగళం యాత్ర ప్రభంజనంగా మార టం లోకేష్ పట్ల ప్రజల్లో పెరిగిన నమ్మకం, విశ్వాసం, ఆదరణలకు ప్రతీక. వర్తమానం లో ఎదురౌతున్న అనుభవాల నేపథ్యంలో భవిష్యత్ ఆశయాల సాధనలో లోకేష్ తమ కు అండగా ఉంటారనే భరోసా ప్రజల్లో కలిగిందనటానికి యాత్రకు వస్తున్న భారీ స్పందనే ఉదాహరణ. ఈ విధంగా ప్రజల విశ్వాసాన్ని, ఆమోదాన్ని పొంది 'లోక ప్రియుడు' అయ్యారు లోకేష్. వినూత్న రీతుల్లో ప్రజలకు చేరువయ్యారు ఆయన. తన మాటలు, చేతల ద్వారా ప్రజల భాషకు రూపమిస్తూ వారికి దగ్గరయ్యారు. సెల్ఫీ ఛాలెంజ్‌లతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో సఫలమయ్యారు.







ప్రజల ఆవేదనను తన బాధగా చెప్పడంలో సఫల మయ్యారు.

ఇప్పటి వరకు ముందుగా అనుకున్న దానికంటే ఎక్కువగా రోజుకి పదమూడు న్నర కిలోమీటర్లు నడుస్తూ 77 శాసనసభ నియోజక వర్గాల్లో 2,700 కిలోమీటర్లకు పైగా యువగళం పాదయాత్ర చేశారు లోకేష్. 185 మండ లాలు,మున్సిపాలిటీలు, 1675 గ్రామాల్లో 132 ముఖాముఖి సమా వేశాలు, 64 బహిరంగ సభలు, 10 ప్రత్యేక కార్య క్రమాలు, 8 రచ్చబండల ద్వారా ఒక కోటికి పైగా ప్రజలకు చేరువై.. వివిధ వర్గాలప్రజల సమస్యలను సమగ్రంగా అవగాహన చేసుకుని, పలుసమస్యలకు పరిష్కా రాలు సూచించి, వాటి అమలుకు హామీ ఇచ్చి ప్రజలకు భరోసా కల్పించి ప్రీతి పాత్రుల య్యారు. ఈ లోకప్రియత్వం ఎలా సాధ్యమైంది?

### లోకేష్ 'నాయకుడు'

ఈ విధంగా భారీ స్థాయిలో ప్రజాభిమా నాన్ని పొందటానికి యువగళం పాదయా త్రలో లోకేష్ ప్రదర్శించిన 'నాయకత్వ లక్షణం' ప్రధాన పాత్ర పోషించింది. స్వర్గీయ ఎన్టీఆర్ మనవడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి కుమారు డైనంత మాత్రాన లోకేష్‌కి లోకప్రియత్వం సంభవించదు. ప్రజల స్థితిగతులను, వారి మనోభావా లను, ఆందోళనలను పూర్తిగా అర్థం చేసుకుని వాటి పట్ల తగు విధంగా స్పందించి, పరిష్కరించగలిగే నాయకునిగా నమ్మకాన్ని కలిగించినప్పుడే ప్రజాదరణ లభిస్తుంది. అటువంటి నాయకత్వ లక్షణా లను ఈ 200రోజుల ప్రయత్నంలో లోకేష్ పూర్తిగా ప్రదర్శించి నాయకునిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు.

లోతైన అధ్యయనం చేసిన తరువాత రాజకీయ శాస్త్రజ్ఞులు నాయకునికి ఉండాల్సిన కొన్ని ప్రధాన లక్షణాలను గుర్తించారు. అవి: వాక్పటిమ (కమ్యు నికేషన్ స్కిల్), ఆత్మ విశ్వాసం, సానుభూతి గుణం, స్థితిస్థాపకత (రెజిలియన్స్), ధైర్యం, గమ్యం పట్ల స్పష్టత (ఫోకస్), ప్రజల మనోభావాలను గ్రహించే శక్తి (ఎమోషనల్ ఇంటెలిజెన్స్).

పైన పేర్కొన్న అన్ని నాయకత్వ లక్షణాలకు సంబంధించి లోకేష్ ఎంతో పరిణితి సాధించి స్వయం ప్రకాశమైన నాయకుడిగా లోకేష్ తనకుతాను ప్రజలకు ఆవిష్కారం చేసుకున్నారు. ఉదాహరణకు.. విద్యా భ్యాసమంతా అంగ్లంలో జరగడం వలన తెలుగు భాషపై అంతగా పట్టు లేనందున ప్రజా జీవితంలోకి ప్రవేశించిన తొలి దశలో బహిరంగంగా మాట్లాడేటప్పుడు లోకేష్ కొంత తడబడిన మాట వాస్తవం. అయితే.. పాదయాత్ర మొదలైన కొద్దికాలంలోనే పూర్తిగా రూపాంతరం చెంది ఎటువంటి తొట్రుపాట్లు లేకుండా, రాత ప్రతిని చదవకుండా సందర్భానుసారంగా పదునైన పదజాలంతో ప్రభావ వంతమైన ప్రసంగాలు చేసే స్థాయికి ఆయన ఎదిగారు.

యాత్రను అడ్డుకోవడానికి తొలి నాళ్లలో అధికారపార్టీ మూకలు పలురకాల కుట్రలు పన్నినా వెరవకుండా రెట్టించిన పట్టుదల తో యాత్రను లోకేష్ కొనసాగించటం ఆయన ధైర్యానికి, ఆత్మవిశ్వాసానికి అద్దం పట్టింది. నగరిలో మంత్రి రోజా లోకేష్‌కు గాజులు, చీరలు పంపినప్పుడు ఆవిడకు ధన్యవాదాలు తెలిపి వాటిని తన తల్లికి పంపిస్తానని స్పందించటం లోకేష్ లోని భావ నియంత్రణా శక్తిని వెల్లడించింది.

ఆపదలు, విపరీత పరిణామాలు ఎదురై నప్పుడు ధైర్యాన్ని కోల్పోకుండా లక్ష్యంవైపు ముందుకు సాగటాన్ని స్థితిస్థాపకత(రెజిలి యన్స్) అంటారు. గత ఎన్నికల్లో మంగళ గిరిలో ఓడిపోయినా.. మరలా అక్కడి నుం చే పోటీ చేసి విజయం సాధిస్తానని యాత్ర సందర్భంగా లోకేష్ పలుసార్లు చెప్పటం ఈ నాయకత్వ లక్షణాన్ని వెల్లడించింది. పలుసమస్యలు ఎదుర్కొంటున్న వివిధవర్గాల వారితో విడివిడిగా సమావేశమై వారి సమస్యలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని సానుభూతితో వ్యవహరించి నాయకత్వ మరో ప్రధా న లక్షణమైన ఎమోషనల్ ఇం టెలిజెన్స్‌ను వెల్లడించి ప్రజలతో పూర్తిగా కనెక్ట్ అయ్యారు లోకేష్.

జగన్‌రెడ్డి పాలనలో నవ్యాంధ్ర విధ్వం సానికిగురైన తీరును విపులంగా వివరిస్తూ.. ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం అధికార పార్టీని వచ్చే ఎన్నికల్లో ఓడించాల్సిన అవస రాన్ని నిరంతరం ప్రజలకు గుర్తు చేస్తూ, వారిలో చైతన్యం కోసం శ్రమిస్తూ.. గమ్యం పట్ల పూర్తి స్పష్టతను ప్రదర్శించారు లోకేష్. ఈ విధంగా అయన సమగ్ర నాయకునిగా ఆవిర్భవించారు.

లోకేష్ తమ నియోజకవర్గంలోకి వస్తు న్నారంటే అయా అధికారపార్టీ శాసనసభ్యు లు భయపడే స్థితికొచ్చారు.ఎమ్మెల్సీ,పంచా యతీ ఎన్నికల్లో తెదేపా విజయం సాధించ డానికి యువగళం యాత్రఉపయోగపడిం దని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం.

### నాయకత్వ ప్రశ్నకు సమాధానం

ప్రాంతీయ పార్టీలకైనా, జాతీయ పార్టీల కైనా తరచుగా ఎదురయ్యే ప్రశ్న ఏమిటం టే.. తరువాత ఎవరు? స్వాతంత్ర్యోద్యమం లో ప్రధాన పాత్ర పోషించి అనంతరం 17 సంవత్సరాలు దేశప్రధానిగా ఉన్న జవహర్ లాల్ తరువాత కాంగ్రెస్‌కు నాయకత్వం వహించేది ఎవరు అన్న ప్రశ్న ఆనాడే తలెత్తింది. దీర్ఘకాలం ఇందిరా గాంధీ పాల న తరువాత కూడా ఆ పార్టీకి అదే ప్రశ్న ఎదురైంది. డీఎంకే, ఏఐడీఎంకేలకు కూడా అదే పరిస్థితి.

దాదాపు 3 దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీని చంద్రబాబు సమర్థవంతంగా నడిపి స్తున్నారు. మరో పదేళ్ల తరువాత అ బాధ్య తను ఎవరు ఎత్తుకుంటారు అన్నప్రశ్న ఉద యించటం అసహజమేమీ కాదు. దానికి యువగళం పాదయాత్ర దిగ్విజయంతో, లోకప్రియ నాయకునిగా లోకేష్‌బాబు ఆవి ర్భవించటంతో సమాధానం దొరికింది. ఈ పరిణామం తెలుగుదేశంపార్టీకి, రాష్ట్ర ప్రజ లకు కూడా ఎంతో ప్రయోజనకరం. 40 ఏళ్ల యువనాయకుడు సుదీర్ఘకాలం ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించగల రన్న నమ్మకం తెదేపా శ్రేణులకు, రాష్ట్ర ప్రజలకు కలిగింది.

తెలుగు రాష్ట్రాల్లో ప్రజాచైతన్యం కోసం, మార్పు కోసం పాదయాత్రను చేపట్టిన అతి పిన్న వయస్కుడు 40ఏళ్ల లోకేష్. యువ గళం యాత్ర సగభాగం పూర్తయ్యేటప్పటికే ఉన్నత శిఖరాలను అధిరోహించిన లోకేష్ అది పూర్తయ్యే నాటికి మరెన్నో విజయాల ను సాధిస్తారని ఆశిస్తూ.. 200 రోజుల యాత్ర సందర్భంగా శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను.

*– కింజరాపు అచ్చెన్నాయుడు*

*తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు*

# చింతలపూడి నియోజకవర్గంలో హోరెత్తిన యువగళం

## జంగారెడ్డిగూడెం సభలో యువనేత సింహగర్జన | నేడు 200వ రోజుకు చేరుకోనునన్న లోకేష్ పాదయాత్ర









జంగారెడ్డిగూడెం: రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గురువారం నాడు 200వ రోజుకు చేరనుంది. 200వరోజు వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు యువగళం బృందాలు సర్వసన్నద్ధమయ్యాయి. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, స్నేహితులు లోకేష్‌కు సంఘీభావంగా యువగళం పాదయాత్రలో పాల్గొననున్నారు. ఇదిలావుండగా 199వరోజు యువగళం పాదయాత్ర చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గంలో హోరెత్తించింది. అడుగడుగునా జనం నీరాజనాలు పాడుతూ సమస్యలను ఏకరవుపెట్టారు. జంగారెడ్డిగూడెం బోసుబొమ్మ సెంటర్‌లో జరిగిన బహిరంగసభలో యువనేత లోకేష్ జగన్మోహన్‌రెడ్డి అస్తవ్యస్త పాలనపై సింహగర్జన చేశారు.

విశాఖలో బస్‌షెల్టర్ కట్టడం చేతకానోడు 3రాజధానులు, పోలవరం కడతాడా అంటూ ఎద్దేవాచేశారు. బొర్రంపాలెం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర రావికంపాడు క్రాస్‌వద్ద చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. అనంతరం రావికంపాడు, దేవలపల్లి, పుట్లగట్లగూడెం, గురవాయిగూడెం,జంగారెడ్డిగూడెం ఆటోనగర్, బస్టాండు, బైపాస్ మీదుగా దండమూడి కళ్యాణ మండపం వద్దకు చేరుకుంది. 199వ రోజు యువనేత లోకేష్ 20.8కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2690 కి.మీ.లు పూర్తయింది. గురువారం పాదయాత్ర 200వ రోజుకు చేరుకోవడంతోపాటు 2700 కి.మీ. మైలురాయికి చేరనున్న సందర్భంగా సీతంపేటలో యువనేత లోకేష్ పైలాన్ ను ఆవిష్కరించనున్నారు. యువగళం పాదయాత్ర 200వరోజుకు చేరుకుంటున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా లోకేష్ అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.













## లోకేష్ సమక్షంలో టీడీపీలోకి కీలకనేతలు



యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర చింతలపూడి నియోజకవర్గంలో రాజకీయ ప్రత్యర్థులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. చింతలపూడి నియోజకవర్గానికి ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ యాదవ్, ఆయన సోదరుడు మంగపతి యాదవ్ బుధవారం జంగారెడ్డిగూడెంలో యువనేత లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి యువనేత లోకేష్ పసుపుకండా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనను అంతమొందించడానికి అందరూ కలసికట్టుగా పనిచేయాలని కోరారు. వీరితోపాటు వైసీపీ నేతలు పాకనాటి శ్రీనివాసయాదవ్, పొన్నబోయిన సురేష్ యాదవ్, చేకూర్తి మల్లాచారి, నీలపాల సూర్యచంద్ర, రాసూరి నాగరాజు, గోరుమచ్చు రవితేజ, గోరుమచ్చు శ్రీనివాస్ పార్టీతీర్థం పుచ్చుకున్నారు.



## బస్ షెల్టర్ కట్టడం చేతకానోడు..

# మూడు రాజధానులు, పోలవరం కడతాడా?

జంగారెడ్డిగూడెం: పనికిమాలినోడు పందిరి వేస్తే పిచ్చుక వచ్చి పడగొట్టింది అంట.. దేని గురించి చెబుతున్నానో అర్ధం అయ్యిందా రాజా.. మూడు రాజధానులు కడతానన్న జగన్ ఇప్పటి వరకూ మూడు ఇటుకలు పెట్టలేదు కానీ విశాఖపట్నంలో ఒక బస్ షెల్టర్ కడితే సాయంత్రం పూట చిన్న గాలికే అది కాస్తా కూలిపోయిందని టీడీపీ యువనేత నారా లోకేష్ ఎద్దేవా చేశారు. జంగారెడ్డిగూడెంలో జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ...అది పునాదులు లేని థర్మాకోల్ బస్ షెల్టర్. దాని ఖర్చు రూ.40 లక్షలు. జగన్ బొమ్మ ఊడి కింద పడింది. బస్ షెల్టర్ కట్టడం రాని వాడు మూడు రాజధానులు, పోలవరం కడతా అంటాడు. చంద్రబాబుది పోలవరం రేంజ్.. జగన్ ది మురికి కాలువ రేంజ్. జగన్ ది దరిద్ర పాదం. విశాఖ లో అడుగు పెడతా అన్న ప్రతి సారి ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉందని లోకేష్ అన్నారు.

జగన్‌కు 100 తప్పులు అయిపోయాయి!

తిరుమల వెంకన్న జోలికి వెళితే మాడి మసైపోతారు. ఇప్పటికే జగన్ వంద తప్పులు అయిపోయాయి. అలిపిరి టోల్ గేట్ ఛార్జ్ దగ్గర మొదలుపెట్టి శ్రీవారి సేవలు, ప్రసాదాలు, కల్యాణ మండపాలు, గెస్ట్ హౌస్ ల వరకూ ఛార్జీలు పెంచేసి దేవుణ్ని భక్తులకు దూరం చేసారు. టీటీడీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేసాడు. తిరుమల కొండని బోడి గుండు అన్న భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఛైర్మెన్. ఢిల్లీ లిక్కర్ కేసు నిందితుడు శరత్ చంద్రారెడ్డి టీటీడీ బోర్డు మెంబర్. బాబాయ్ మర్డర్ కేసులో నిందితుడు అయిన వెంకట సుబ్బారెడ్డి టీటీడీ మెంబర్ అని లోకేష్ తప్పుబట్టారు.

**జగన్ పై కుటుంబానికే నమ్మకం లేదు!**

జగన్ మొన్న ఒక సభలో మాట్లాడుతూ లోకేష్ పై చంద్రబాబుకి నమ్మకం లేదు అన్నాడు. జగన్ ని నేను సూటిగా కొన్ని ప్రశ్నలు అడగాలి అనుకుంటున్నా. జగన్ మీ అమ్మగారు నిన్ను నమ్ముతున్నారా? ఆవిడ నీకు ఎందుకు దూరంగా ఉంటున్నారు? జగన్.. నీ చెల్లి నిన్ను నమ్ముతుందా? చెల్లి పక్క రాష్ట్రానికి ఎందుకు వెళ్ళిపోయింది? వైఎస్ బ్రతికి ఉన్నప్పుడు రాష్ట్రం లో అడుగుపెడితే నీ కాళ్లు విరగ్గొడతా అని ఎందుకు అన్నారు? వైఎస్ కుటుంబానికి జగన్ అంటే నమ్మకం లేదు..రాష్ట్రంలో ప్రజలకి జగన్ అంటే నమ్మకం లేదు. అందరూ అంటుంది ఒక్కటే... నిన్ను నమ్మం జగన్ అని లోకేష్ అన్నారు

**ఈ నేలపై పాదయాత్ర అదృష్టం**

టీడీపీ కంచుకోట పశ్చిమగోదావరి జిల్లా. దేవుడి సొంత దేశం అని కేరళని అంటారు. నేను అంటున్నా దేవుడి సొంత ఊరు పశ్చిమగోదావరి జిల్లా. గోదావరి జిల్లాల ప్రజల మమకారం, ఎటకారం రెండూ సూపర్. రాష్ట్రానికే జీవనాడి పోలవరం ప్రాజెక్టుకి భూములు ఇచ్చిన గొప్ప మనస్సు ఉన్న ప్రజలు పోలవరం ప్రజలు. మద్ది ఆంజనేయ స్వామి దేవాలయం ఉన్న పుణ్య భూమి చింతలపూడి. ఎంతో ఘన చరిత్ర ఉన్న చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టమని లోకేష్ అన్నారు.

**అడ్డుకుంటే వైసీపీకి అంతిమయాత్రే**

యువగళం, మనగళం,ప్రజాబలం. లోకేష్‌ని చూస్తే జగన్‌కి భయం. జగన్ పాదయాత్ర చేసినప్పుడు మేం అడ్డుకున్నామా? అదనపు సెక్యూరిటీ ఇచ్చి పాదయాత్ర చేసుకోమన్నాం. కానీ ఇప్పుడు యువగళానికిపిల్ల సైకోలను పంపి రాళ్లు, గుడ్లు వేయించాడు. మన వాళు మొఖం మీద ఆమ్లెట్లు వేసి పంపారు. ఇప్పుడు పాదయాత్ర జరిగే రూట్ లో మనల్ని రెచ్చగొట్టే ఫ్లెక్సీలు వేస్తున్నారు. వైసీపీ పిల్ల సైకోలకు ఒక్కటే చెబుతున్నా జగన్ పనైపోయింది. భయం మా బయోడేటాలో లేదు. సాగనిస్తే పాదయాత్ర... అడ్డుకుంటే వైసీపీకి అంతిమయాత్ర అని లోకేష్ హెచ్చరించారు.

**జే-బ్రాండ్స్ తో రక్తం తాగుతున్నాడు!**

జగన్ రోజూ ఏమి తాగుతాడు? ఆప్షన్1. బూమ్ బూమ్. ఆప్షన్2. ప్రెసిడెంట్ మెడల్. ఆప్షన్3. ఆంధ్రా గోల్డ్. ఆప్షన్4. ప్రజల రక్తం. రోజుకి క్వార్టర్ తాగే వాళ్ల జేబు నుండి జగన్ జేబు లోకి ఎంత వెళ్తుందో తెలుసా? క్వార్టర్ పై రూ.25 రూపాయలు. నెలకి రూ.750, ఏడాదికి రూ.9 వేలు, 5 ఏళ్లకు ఎంత? రూ.45 వేలు. అంటే రోజుకి క్వార్టర్ తాగే వ్యక్తి జగన్‌కి కడుతున్న జే ట్యాక్స్ రూ.45 వేలు. ఎన్నికల ముందు



మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. కానీ గెలిచిన తరువాత సొంత లిక్కర్ కంపెనీలు, ప్రభుత్వ మద్యం దుకాణాలు తెరిచాడు. అంత కంటే డేంజర్ ఏంటో తెలుసా జగన్ అమ్ముతున్న జే బ్రాండ్ లిక్కర్ పాయిజన్ లాంటిది. జగన్ మందు విషం కంటే ప్రమాదమని లోకేష్ స్పష్టం చేశారు.

**దమ్ముంటే బిల్లులపై స్టిక్కర్లు వేయండి**

జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలని లోకేష్ అన్నారు.

**మహిళలను ఆదుకునేందుకే మహాశక్తి**

2వేల కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను . భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించామని చెప్పారు. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి: 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం: ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3) దీపం పథకం: ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం: మహిళలకు ఉచిత ప్రయాణం.

**యువత భవితను దెబ్బతీశాడు**

జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బకొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని లోకేష్ చెప్పారు.

**రైతులను నట్టేట ముంచాడు!**

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు.మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని లోకేష్ చెప్పారు.

**పోలీసుల డబ్బునూ కొట్టేశాడు!**

జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జీపీఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది. ఇప్పుడు ఏకంగా పోలీసులకు ఇచ్చే అలవెన్స్ కూడా కోతపెట్టాడు జగన్. 15 శాతం అలవెన్స్ కట్ చేసాడు. ఎస్ఐ కి 10 వేలు, హెడ్ కానిస్టేబుల్ కి 8 వేలు, కానిస్టేబుల్ కి 6 వేలు కట్ చేసాడు. జగన్ తెచ్చిన జిఓ 79 రద్దు చేస్తాం. అలవెన్స్ యధాతధంగా ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

**బీసీల రక్షణకోసం ప్రత్యేకచట్టం**

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. సైకో పాలనలో 26 వేల బీసీలపై అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టీడీపీ అధి కారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణచట్టం తీసుకొస్తాం.దళితుల్ని చంపడానికి జగన్ వైసీపీ నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 స్పష్టం చేశారు.

**గిరిజనుల గొంతుకోసిన జగన్**

జగన్ గిరిజనుల గొంతు కోసాడు. 16 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. 5 వేల కోట్ల ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించాడు, గిరిజనుల భూములు వైసీపీ నేతలు కబ్జా చేస్తున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు తాండా లను అభివృద్ధి చేసాం. తాండా లను పంచాయతీలుగా చేస్తానని మోసం చేసాడు జగన్. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆపేసిన గిరిజన సంక్షేమ కార్యక్రమాలు అన్ని తిరిగి ప్రారంభిస్తాం. జగన్ పాలనలో మైనార్టీలను చిత్రహింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హజీరా. ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడని లోకేష్ అన్నారు.

**చింతలపూడిని అభివృద్ధి చేసింది టీడీపీ!**

చింతలపూడి, పోలవరం నియోజకవర్గాలను అభివృద్ధి చేసింది టీడీపీ. సుమారుగా 3వేల కోట్లతో రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేసాం.ఇళ్లు, శ్మశానాలను కూడా అభివృద్ధి చేసింది టీడీపీ. 2014లో 15 కి 15 సీట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజలు టీడీపీకి ఇచ్చారు. జిల్లాపై చంద్రబాబు ఎంతో ప్రేమ చూపించారు. సబ్సిడీలు, రాయితీలు ఇచ్చి ఆక్వా రంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించి దేశంలోనే నంబర్ 1 చేసాం. పోలవరాన్ని పరుగులు పెట్టించాం. 72 శాతం పూర్తి చేసాం. చింతలపూడి ప్రాజెక్టును యద్ధ ప్రాతిపదికన చేపట్టాం. కానీ మీరు ఏమి చేసారు? పాలిచ్చే ఆవుని వద్దనుకుని తన్నే దున్నపోతు ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని లోకేష్ అన్నారు.

**అవినీతిరాజా ఎమ్మెల్యే ఎలీజా**

చింతలపూడి ఎమ్మెల్యే అవినీతి గురించి తెలుసుకున్నా. వైసీపీలో ఉన్న నాయకులు, కార్యకర్తలే ఆయనకు ముద్దు పేరు పెట్టుకున్నారు అంట. ఆయన ఎలీజా కాదు అవినీతి రాజా. జిల్లాలో అవినీతి ఎమ్మెల్యేల లిస్ట్ తీస్తే అవినీతి రాజా నంబర్ 1. అవినీతి రాజా తమ్ముడు జీవన్ ఇక్కడ షాడో ఎమ్మెల్యే. నియోజకవర్గంలో ఏ పని జరగాలి అన్నా తమ్ముడుకి కప్పం కట్టాల్సిందే. ఎర్రకాలువ రిజర్వాయర్‌లోని అక్రమ మట్టి తవ్వకాల ద్వారా కోట్లు కొట్టేసారు. షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు 10లక్షలకు అమ్మేసాడు. నామి నేటేడ్ పోస్టులు అమ్మేసాడు. అంగన్వాడీ ఆయా పోస్టులు కూడా అమ్ముకున్నారు. జల్లేరు, ఎర్ర కాలువ నుండి ఇసుక దోచేస్తున్నారు. సెంటు స్థలాల కోసం తక్కువ రేటుకి భూములు కొని ప్రభుత్వానికి ఎక్కువ ధరకి అమ్మేశారని లోకేష్ విమర్శించారు.

ఎమ్మెల్యే ఎలీజా ఉద్యోగుల ట్రాన్సఫర్‌కి ఓ రేటు... ఇక్కడకి బదిలీపై వస్తే మరో రేటు నిర్ణయించారు. కొత్తగా ఉద్యోగంలో చేరితే మూడు నెలల జీతం సమర్పించుకోవాల్సిందే. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగమైనా తమ్ముడికి లంచం ఇస్తే అన్న కరుణిస్తాడు. రియల్ ఎస్టేట్ దందా, ల్యాండ్ సెటిల్మెంట్లు చేస్తున్నాడు అవినీతి రాజా. రోడ్డు వేయలేదని మహిళలు అడిగితే..రోడ్లు దారిలో ఉన్నాయంటూ వెటకారం ఆడిన ఈ అవినీతి రాజాకి మరొక్కసారి ఓటేస్తే...మీ గొయ్యి మీరే తవ్వుకున్నట్టు అవుతుంది. చింతలపూడిని నగర పంచాయతీగా మార్చి రెండేళ్లయినా ఒక్క డ్రైనేజీ కట్టలేదని లోకేష్ దుయ్యబట్టారు.

**చింతలపూడి ప్రాజెక్టును పూర్తిచేస్తాం**

చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని పూర్తి చేస్తామని హామీ ఇచ్చి జగన్ మోసం చేసాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేస్తాం. పామ్ ఆయిల్ రైతుల కష్టాలు నేను చూసాను. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా మొక్కలు అందజేస్తాం, నర్సరీ ఏర్పాటు చేస్తాం, కొత్త ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తాం, డ్రిప్, ఇతర పరికరాలు సబ్సిడీలో అందజేస్తాం. వరి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. పెండింగ్ లో ఉన్న రోడ్లు, డిగ్రీ కళాశాల భవనం, ఆసుపత్రి, మినీ స్టేడియం పనులు అన్ని పూర్తి చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

**బాలరాజు కాదు బాలనాగు!**

పోలవరం రూపురేఖలు మారుస్తారని తెల్లం బాలరాజును ఎమ్మెల్యేగా గెలిపించారు. పోలవరం రూపురేఖలు మారాయా? గిరిజనుల డబ్బులే కొట్టేసిన ఈయనకి వైసీపీ వాళ్లే బాలనాగు అని పేరు పెట్టారట. గోదావరి ఇసుకంతా బాలనాగు గ్యాంగ్ దోచేసింది. పోలవరం మట్టితో కోట్లు సంపాదించారు. అరాచకాలని నిలదీస్తే మీడియా, విపక్ష నేతలపైనా ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయిస్తున్నారు. ఎమ్మెల్యే వేధింపులు తాళలేక పోలవరంలో కొందరు యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఐటీడీఏ పీవో గా పని చేసి సస్పెండ్ అయిన సూర్యనారాయణ అవినీతి లో బాలనాగుకి వాటా ఉంది. బినామీ పేర్లతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ నొక్కేసాడు. అంగన్వాడీ పోస్టులు అమ్ముకున్నారని లోకేష్ ఆరోపించారు.

**పోలవరం పూర్తిచేసేది చంద్రబాబే!**

టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం. పోలవరం పూర్తి చేసేది చంద్రబాబు గారే. నిర్వాసితులకు న్యాయం చేస్తాం. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ అందిస్తాం. అన్ని వసతులతో కాలనీలు నిర్మిస్తాం.. గూటాల లిఫ్ట్ పంపులు రిపేర్ చేస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తీసుకొచ్చి గిరిజనులకు ఉద్యోగాలు కల్పిస్తాం.

**అందరి లెక్కలు సరిచేస్తా!**

ఉమ్మడి జిల్లా కి ముగ్గురు మంత్రులు అయ్యారు ఒకరు ఆళ్ల నాని..సొంత ఊరిలో ప్రజల ఆరోగ్యం కాపాడలేని మంత్రి. రెండో వ్యక్తి ఎర్రి పప్ప మంత్రి.. రైతులు ధాన్యం ఎప్పుడు కొంటారు అని ప్రశ్నిస్తే ఎర్రిపప్ప అని తిడతాడు. వనిత గారు హెూంమంత్రి.. ఆవిడను ఇంటికే పరిమితం చేసారు.శాఖ లో ఏమి జరుగుతుందో ఆమెకు తెలియదు. 2024 లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లో 15 కి 15 సీట్లు టీడీపీని గెలిపించండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం. టీడీపీ కార్యకర్తల పై కేసులు పెట్టి వేధించిన ఏ ఒక్కరిని వదిలిపెట్టను. చట్టాన్ని ఉల్లంఘించి వ్యవహరించిన అధికారుల పై చర్యలు తప్పవని లోకేష్ హెచ్చరించారు.

# ముందుకు సాగని కోర్టు భవన నిర్మాణం: జంగారెడ్డిగూడెం న్యాయవాదులు



జంగారెడ్డిగూడెం ఆటోనగర్‌లో న్యాయవాదులు యువనేత నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జంగారెడ్డిగూడెంలో కోర్టు భవనాలు, జడ్జీల క్వార్టర్లు, ఇతర మౌలిక సదుపాయాల కోసం 2018లో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 3.26 ఎకరాల స్థలం కేటాయించారు. అప్పట్లో కోర్టు భవన సముదాయాల నిర్మాణానికి డిపిఆర్ కూడా సిద్ధమైంది, ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో పనులు ముందుకు సాగలేదు. మృతిచెందిన న్యాయవాదుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున 4లక్షలు, బార్ కౌన్సిల్ ద్వారా మరో 4లక్షలు ఇచ్చేవిధంగా 2019 జనవరిలో అప్పటి ప్రభుత్వం జిఓ. నెం.4ను విడుదల చేయగా, ప్రస్తుతం అమలుచేయడం లేదు. జంగారెడ్డిగూడెంలో కోర్టు భవనాల నిర్మాణంతోపాటు జి.ఓ నెం.4 అమలయ్యేలా చర్యలు తీసుకోండి.

**కోర్టు భవనాలు నిర్మిస్తాం**

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బాధితులపక్షాల నిలిచే న్యాయవాదులు, న్యాయమూర్తులపై కక్షపూరిత వైఖరి అవలంభిస్తున్నారు.సాక్షాత్తు ప్రభుత్వ పెద్దలే సోషల్ మీడియా సాక్షిగా న్యాయవ్యవస్థపై విషం చిమ్మారు.గత నాలుగేళ్లుగా హైకోర్టు సహా న్యాయస్థానాల్లో మౌలిక సదుపాయాలను ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోంది.రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కప్పుకాఫీ దొరికే పరిస్థితులు లేవని ఓ న్యాయమూర్తి వ్యాఖ్యానించడమే ఇందుకు నిదర్శనం. టీడీపీ అధికారంలోకి వచ్చాక జంగారెడ్డిగూడెంలో కోర్టు భవనాలు నిర్మిస్తాం.జిఓ నెం.4ను పకడ్బందీగా అమలుచేసి మృతిచెందిన న్యాయవాదుల కుటుంబాలకు అండగా నిలుస్తాం.



# మత్స్యకారసంఘాలకే చెరువులు ఇప్పించాలి: మత్స్యకారులు

చింతలపూడి నియోజకవర్గం దేవలపల్లిలో లక్కవరం గ్రామానికి చెందిన మత్స్యకారులు యునవేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో 50 కుటుంబాలు వేటను వృత్తిగా చేసుకుంటూ జీవిస్తున్నాం.శ్రీ కనకదుర్గ స్వదేశీ మత్స్య పారిశ్రామిక సంఘం పేరిట ప్రభుత్వం వద్ద రిజిస్టర్ అయ్యాం.టీడీపీ పాలనలో గ్రామాల్లోని చెరువులను వేలం వేయకుండా మత్స్యకార సంఘాలకు ఇచ్చేలా 1998లో జీఓ 499ను విడుదల చేశారు.వైసీపీ ప్రభుత్వం వచ్చాక జిఓ నెం.217 విడుదలచేసి, బహిరంగవేలంతో మాకు చెరువులు ఇవ్వకుండా అధికారపార్టీకి చెందిన వారికి కట్టబెట్టారు.దీనిపై నిలదీశామనే కక్షతో స్థానిక ఎమ్మెల్యే మమ్మల్ని మత్స్యకారులం కాదంటూ కలెక్టర్ కు 05-11-2022న ఫిర్యాదు చేశారు.మా సంఘంలోని ఒక వ్యక్తి వేటకు వెళ్లి చనిపోగా, కేవలం లక్షరూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు.మీరు అధికారంలోకి వచ్చాక గతంలో మాదిరి మత్స్యకారసంఘాలకే చెరువులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.

**జీఓ 217ను రద్దు చేసి, మత్స్యకార సొసైటీలకే చెరువులు ఇస్తాం**

మత్స్యకారుల జీవనోపాధికి ఉపయోగపడే చెరువులను సైతం జగన్మోహన్ రెడ్డి వైసిపి దొంగలకు కట్టబెడుతున్నాడు.చంద్రబాబు పాలనలో మత్స్యకారులకే చెరువులు ఇవ్వాలని జీఓ ఇస్తే, జగన్మోహన్ రెడ్డి తమ పార్టీకే చెరువులు ఇవ్వాలనే చేయడం దుర్మార్గం.మేం అధికారంలోకి వచ్చాక మత్స్యకారుల జీవనోపాధికి గొడ్డలివేటుగా ఉన్న జీఓ 217ను రద్దు చేస్తాం.గతంలో మాదిరి మత్స్యకార సొసైటీలకే చేపలచెరువులను కేటాయిస్తాం.వేటకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన వారికి చంద్రన్నబీమాలో పరిహారం అందిస్తాం.

# భూములకు సరైన ధర చెల్లించలేదు: గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసిత రైతులు



చింతలపూడి నియోజకవర్గం పుట్లగుట్లగూడెం వద్ద జంగారెడ్డిగూడెం మండల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసిత రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నిర్మాణం కోసం అనేక మంది రైతుల నుండి భూములు సేకరించారు.ఈ భూముల మార్కెట్ విలువకు, ప్రభుత్వ ఇచ్చిన ధరకు పొంతన లేదు. మా అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకుండా పోలీసు, రెవెన్యూ శాఖలను అడ్డుపెట్టి భూములను స్వాధీనం చేసుకున్నారు. మా భూములకు ప్రభుత్వం ఇచ్చింది తీసుకోవాలని, ఆ తర్వాత కలెక్టర్ ద్వారా న్యాయం జరుగుతుందని నాయకులు చెప్పారు, నేటికీ న్యాయం జరగలేదు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మాకు పరిహారం ఇప్పించాలి లేదా నేటి మార్కెట్ విలువను ఇప్పించాలి. రైతుల పొలాల్లోకి వెళ్లేందుకు సర్వీసు రోడ్లు అడిగితే ఇవ్వలేదు. పంట బోదెలు, మురుగుకాల్వలు ఉన్న ప్రాంతంలో రోడ్లు నిర్మించడంతో మా పొలాలకు నీళ్లు రావడం లేదు. కాంట్రాక్టర్, ప్రభుత్వం మా సమస్యలను పట్టించుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి.

**రైతులకు చట్టప్రకారం న్యాయం చేస్తాం**

ప్రజోపయోగార్థం భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.జాతీయరహదారి విస్తరణకు 2013 భూసేకరణ చట్టాన్ని అనుసరించకపోవడం దురదృష్టకరం.మేం అధికారంలోకి వచ్చాక గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసిత రైతులకు చట్టప్రకారం న్యాయం చేస్తాం.రైతుల పొలాలకు నీరందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం.



# ధరలు పడిపోయి దెబ్బతింటున్నాము: పొగాకు రైతులు

జంగారెడ్డిగూడెం బైపాస్ రోడ్డులో బుట్టాయగూడెం మండల పొగాకు రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.రాష్ట్రంలో సుమారు 50వేల పొగాకు బ్యారన్లు ఉన్నాయి.వీటిపై ఆధారపడి లక్షలాది పొగాకు రైతులు, వ్యవసాయ కూలీలు జీవనం సాగిస్తున్నారు. నెల్లూరు, ప్రకాశం, కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలు, తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో పొగాకు సాగవుతోంది. పొగాకు ధరలు పడిపోయి రైతులు ఆర్థికంగా కోలుకోలేని విధంగా దెబ్బతింటున్నారు.మీరు అధికారంలోకి వచ్చాక పొగాకు రైతులను ఆదుకునేందుకు రూ.వెయ్యికోట్ల నిధిని కేటాయించాలి.పొగాకుసాగుకు ఆసక్తిలేని రైతులు బ్యారన్లను ఇతరులకు అమ్ముకునే అవకాశం కల్పించాలి.

**రైతులకు మంచి ధర వచ్చేలా చేస్తాం**

పొగాకు ధరలు ప్రధానంగా అంతర్జాతీయంగా మార్కెట్ డిమాండ్ పై ఆధారపడి ఉంటాయి.పొగాకు కొనుగోళ్లలో ఎఫ్ డిఐ లను అనుమతించడం ద్వారా గిట్టుబాటు ధర లభించే అవకాశాలున్నాయి. దేశీయ పొగాకు మార్కెట్ కు ఎఫ్ డిఐలను రప్పించి రైతులకు మంచి ధర వచ్చేలా చేస్తాం.టుబాకో బోర్డు అధికారులతో మాట్లాడి బ్యారన్ల విషయంలో సమస్యను తొలగిస్తాం. పొగాకు రైతుల సమస్యలపై అధ్యయనం చేసి ఎరువులు, పురుగుమందులు వంటివి అందించేలా చర్యలు తీసుకుంటాం.









# సమస్యలు పరిష్కరించాలి: జంగారెడ్డిగూడెం హమాలీలు

జంగారెడ్డిగూడెం బస్టాండు వద్ద హమాలీ వర్కర్లు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 45ఏళ్ల క్రితం శ్రీకాకుళం జిల్లా నుండి 500 కుటుంబాల వాళ్లం ఇక్కడికి జీవనోపాధి కోసం వలస వచ్చాం. మేం తాపీపని, ఇసుక లోడింగ్, ట్రాక్టర్, బిల్డింగ్ నిర్మాణం, శ్లాబు, సెంట్రింగ్ వంటి పనులు చేస్తూ జీవిస్తున్నాం. వైసీపీ పాలనలో మాకు జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిని ఇబ్బందులు పడుతున్నాం.మా సమస్యలపై ప్రభుత్వ పెద్దలకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక హమాలీల సమస్యలను పరిష్కరించాలి.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటాం

ముఖ్యమంత్రి జగన్ జె-ట్యాక్స్ కోసం రాష్ట్రంలో 40లక్షలమంది భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను రోడ్డునపడేశాడు. కార్మికుల రక్తమాంసాలను ఫణంగా పెట్టి పాపపుసొమ్ములు కూడబెడుతున్నాడు. ఇసుకను అందుబాటులో లేకుండా చేసి నిర్మాణరంగంపై ఆధారపడిన వారి నోళ్లుకొట్టారు. ప్రజలు ఏమైపోయినా ఫర్లేదు, తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నిండాలన్నదే జగన్ రెడ్డి సిద్ధాంతం. టీడీపీ అధికారంలోకి రాగానే మెరుగైన ఇసుక పాలసీ ద్వారా ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తెస్తాం. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని పునరుద్ధరించి కార్మికులను ఆదుకుంటాం.

చైతన్యరథం

## అలనాటి స్ఫూర్తితో ...

# చైతన్యం కలిగించిన తెదేపా ఇసుక సత్యాగ్రహం

- రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులు తెదేపా ఆందోళనలు, నిరసనలు
- 67 ఇసుక రీచ్‌ల ప్రాంతాల్లో ఉద్యమం
- నిన్న పలువురు అగ్రనేతల గృహ దిగ్బంధం

అమరావతి: తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ చేపట్టిన మూడు రోజుల ఇసుక సత్యాగ్రహం బుధవారంనాడు విజయవంతంగా ముగిసింది. స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలు అనునిత్యం వాడే ఉప్పుపై అనాటి బ్రిటిష్ ప్రభుత్వం పన్ను విధించడానికి నిరసనగా మహాత్మా గాంధీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం స్ఫూర్తితో రాష్ట్రంలో జగన్ బృందం చేస్తున్న ఇసుక దోపిడీకి నిరసనగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇసుక సహజ సంపద అని, దీన్ని దోపిడీ చేస్తూ జగన్ ప్రభుత్వం ప్రజల హక్కులను హరిస్తోందని ఆయన అన్నారు. చంద్రబాబు పిలుపు మేరకు పార్టీ అగ్ర నేతలు ముందుండి నడిపించడంతో ఇసుక సత్యాగ్రహ కార్యక్రమం సఫలమైంది.

సత్యాగ్రహం ఆఖరి రోజైన బుధవారం నాడు పార్టీ అగ్రనేతలు ఇబ్రహీంపట్నంలో రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ డైరెక్టర్ కు వినతిపత్రం ఇవ్వాలని ప్రయత్నిస్తే పలువురు నేతలను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఇబ్రహీంపట్నంలో భారీగా పోలీసులు ఉండటంతో వ్యూహం మార్చిన టీడీపీ నేతలు తాడిగడపలోని ఏపీఎండీసీ(ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ) కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇసుక తవ్వకాల నుంచి స్టాక్ పాయింట్లకు రవాణా చేయడం, తూకం వేయడం వరకు విచక్షణా రహితంగా భారీ అక్రమాలు జరుగుతున్నాయని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై నిఘా పెట్టాల్సిన ఓ వర్గం అధికారులు వైఎస్సార్‌సీపీ నేతలతో కుమ్మక్కై ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా 24 గంటలూ ఇసుకను తవ్వి రవాణా చేయడం బాధాకరమన్నారు. ఇసుక అక్రమ తవ్వకాల వల్ల పర్యావరణ విధ్వంసం జరగటమే కాకుండా, భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. ఇసుక మాఫియాపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక విక్రయాల పేరుతో, ప్రభుత్వ పథకాల పేరుతో నదులు, వాగుల నుంచి అక్రమంగా ఇసుకను తవ్వుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం టన్ను ఇసుక రూ. 475 మాత్రమే అంటూ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పత్రికల్లో ప్రకటనలు ఇస్తోంది. వాస్తవానికి బయట ఆ ధరకు ఎక్కడా ఇసుక దొరకటం లేదు. పైపెచ్చు ఆ ధరకే ఇసుక ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారిపై దాడులు కూడా చేస్తున్నారు.

అదీ కాకుండా జేపీ పవర్ వెంచర్స్ లిమిటెడ్‌కి ఇచ్చిన ఇసుక మైనింగ్ కాంట్రాక్ట్ ఒప్పందం ఈ ఏడాది మే నెల 12వ తేదీతో ముగిసింది. జేపీ వెంచర్స్ జీఎస్‌టీ నంబర్ కూడా ఈ ఏడాది జూన్ 6వ తేదీన నిలిపివేశారు. ఒప్పందం గడువు ముగిసినప్పటికీ, జీఎస్‌టీ సంఖ్యను నిలిపివేసినా ఇంకా అదే కంపెనీ పేరుతో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. అదే కంపెనీ పేరుతో అక్రమ వే బిల్లులతో రవాణా చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో బిల్లులు ఇవ్వకుండా డమ్మీ చేతిరాత బిల్లులు ఇస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. 1.5 మీటర్ల వరకు మాత్రమే ఇసుక తవ్వాలని నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక మాఫియా వ్యక్తులు 5 మీటర్ల నుంచి 8 మీటర్ల వరకు ఇసుకను తవ్వుతున్నారు. నిబంధనల ప్రకారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సీసీటీవీల పర్యవేక్షణలో మాత్రమే ఇసుక తవ్వాలి. అయితే నిబంధనలకు విరుద్ధంగా పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఇసుకను తవ్వుతున్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎలాంటి అంతరాయం లేకుండా అక్రమ ఇసుక తవ్వకాలు కొనసాగడం ఆశ్చర్యకరం. ఈ విషయంలో ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు విజ్ఞప్తి చేశారు.




### ఏపీఎండీసీని ముట్టడించిన టీడీపీ నేతలు

ఇసుక అక్రమ క్వారీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాడిగడపలోని ఏపీఎండీసీ కార్యాలయాన్ని టీడీపీ నేతలు ముట్టడించారు .. మైనింగ్, ఏపీఎండీసీ డైరెక్టర్ వెంకట్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే ఇసుక అక్రమాలపై తెలుగుదేశం నేతల నుంచి ఫిర్యాదు తీసుకునేందుకు ఎండీ అందుబాటులో లేరని అధికారుల సమాధానమిచ్చారు. ఎండీ వెంకట్ రెడ్డి సెలవులో ఉన్నారని అధికారులు వివరించారు. తమ ఫిర్యాదు తీసుకునే ఉన్నతాధికారులు రావాలంటూ కార్యాలయం వద్దే తెలుగుదేశం నేతల బైఠాయించారు. ఏపీఎండీసీ కార్యాలయానికి పెద్దఎత్తున పోలీసులు చేరుకున్నారు.

ఈ సందర్భంగా తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ.. మే నెలలో జేపీ వెంచర్స్ కాంట్రాక్టు ముగిసినా అక్రమ తవ్వకాలు జరుపుతున్నారన్నారు. ముఖ్యమంత్రి, మైనింగ్ అధికారులు, వైసీపీ నేతలు కుమ్మక్కై ఇసుకను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇసుక పాలసీ పేరుతో జగన్ రూ.40 వేల కోట్లు దోచుకున్నారన్నారు. తమ ప్రశ్నలకు సమాధానం చెప్పమని వినతిపత్రం ఇద్దామంటే అధికారులెవ్వరూ అందుబాటులో లేరన్నారు.

టీడీపీ నేత జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక దోపిడీ జరుగుతోందన్నారు. జగన్మోహన్‌రెడ్డి అవినీతి విధానాల వల్ల సామాన్యులు ఎవ్వరికీ ఇసుక దొరకట్లేదన్నారు. జగన్ అవినీతి ధన దాహానికి రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని మండిపడ్డారు.

కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా ఇసుక ద్వారా ప్రతీరోజు కోట్లాది రూపాయల దోపిడీకి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంపదపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆశోక్ బాబు, తెనాలి శ్రావణ్ కుమార్, తెదేపా నేతలు కనపర్తి శ్రీనివాస రావు, వేములపల్లి శ్రీనివాస రావు(బుజ్జి), చిట్టాబత్తిన శ్రీనివాసరావు, కృష్ణా పశ్చిమ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ మైనేని మురళీ కృష్ణ, తదితరులు ఉన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా నేతల గృహ నిర్బంధం

ఇబ్రహీంపట్నంలో రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ డైరెక్టర్ కార్యాలయ ముట్టడి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయకులను ఎక్కడికక్కడ పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా టీడీపీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. గొల్లపూడిలో మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును గృహనిర్బంధం చేశారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి గొల్లపూడిలో ఉమ ఇంటి వద్ద పోలీసులు మోహరించి, ఉదయం దేవినేని ఉమా బయటకు రాగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇంటి వద్ద బైఠాయించి దేవినేని ఉమ నిరసన తెలిపారు. జగన్ పాలనలో ఇసుక సత్యాగ్రహం చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకున్నారని పోలీసులను ప్రశ్నించారు. నందిగామలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను, తిరువూరులో టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవదత్, మాజీ ఎమ్మెల్యే స్వామిదాసు, విస్సన్నపేట, ఏ.కొండూరు, గంపలగూడెం మండలాల టీడీపీ నాయకులను గృహనిర్బంధం చేశారు. కృష్ణా జిల్లా అవనిగడ్డలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌ను, గన్నవరంలో టీడీపీ నేత బాస్తి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యను, గుంటూరులో మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజా, పార్టీ నాయకుడు కనపర్తి శ్రీనివాస్ లను గుంటూరులో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. గుంటూరు జిల్లాలో పలువురు టీడీపీ ముఖ్యనేతలకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ప్రకాశం జిల్లాలో తూర్పునాయుడుపాలెంలో కొండపి ఎమ్మెల్యే ఇంటి వద్ద పోలీసుల మోహరించారు. పోలీసుల తీరుపై ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లాలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని అల్లిపురంలో హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై సోమిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో జరుగుతున్న స్కామ్ లు మరే రాష్ట్రంలోనూ జరగలేదన్నారు. కేంద్రం, కేంద్ర నిఘా సంస్థలు ఏమి చేస్తున్నాయి? ఈడీ, సీబీఐలు అందరి మీదకి వెళ్తున్నాయి కదా? ఏపీ గురించి ఎందుకు పట్టించుకోరు? సరైన విచారణ సాగిస్తే సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ జైళ్లలో ఉంటారన్నారు. తిరుపతి జిల్లాలో శ్రీకాళహస్తిలో బొజ్జల సుధీర్, తిరుపతిలో నరసింహయాదవ్‌లను గృహ నిర్బంధం చేశారు. టీడీపీ తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీతను ముందు జాగ్రత్తగా పోలీసులు అరెస్టు చేశారు. వందేభారత్ రైల్లో విజయవాడకు వచ్చిన తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనితను రైల్వేస్టేషన్ లోనే పోలీసులు అరెస్ట్ చేశారు. తెలుగుదేశం అధికార ప్రతినిధి పాతర్ల రమేష్‌ను గృహ నిర్బంధం చేశారు.

---

# అరెస్టులతో అవినీతిని దాచలేరు:

## అచ్చెన్నాయుడు

- జగన్‌రెడ్డి ఇసుక గుట్టల గుట్టు బయటపెడతాం
- టీడీపీ నేతల అరెస్టులతోనే ఇసుక దోపిడీ వాస్తవమని జగన్ ఒప్పుకున్నారు

అమరావతి: తెలుగుదేశంపార్టీ చేపట్టిన ఇసుక సత్యాగ్రహంతో నాలుగేళ్లుగా జగన్‌రెడ్డి చేస్తున్న ఇసుక దందా గుట్టు బట్టబయ లైందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. అక్రమాలు బయట పడతాయన్న భయంతోనే టీడీపీ నేతలను జగన్‌రెడ్డి హౌస్ అరెస్టులు చేయిస్తున్నారని బుధవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఇసుకలో అక్రమాలు లేకుంటే టీడీపీ నేతలను ఎందుకు అరెస్టు చేస్తున్నారు. అరెస్టులతో టీడీపీ పోరాటాన్ని ఆపలేరు. జగన్ రెడ్డీ.... నీ తండ్రి అధికారాన్ని వాడుకుని లక్ష కోట్లు దోచుకున్నావు. నీవు అధికారంలోకి వచ్చాక మద్యం, ఇసుక, భూములు అంటూ లక్షల కోట్లు దోచేశావు. ఇంకా పేదల



కడుపు కొట్టి చేసిన దోపిడీకి నేటి అరెస్టులే నిదర్శనం. ఇకపై నీ ఆటలు సాగవు. తక్షణమే టీడీపీ నేతల్ని వదిలిపెట్టు. రాష్ట్రంలో జరుగుతున్న పర్యావరణ విధ్వంసంపై అధికారులకు వినతి పత్రం ఇచ్చేందుకు అనుమతించాలి. అలా కాకుండా అణచివేయాలని ప్రయత్నిస్తే ఉవ్వెత్తున ఎగసి నీ ప్రభుత్వాన్ని నామ రూపాలు లేకుండా చేస్తామని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# పల్నాడును వల్లకాడు చేస్తున్న జగన్‌రెడ్డి: కొల్లు రవీంద్ర

- గొట్టిపాళ్లలో టీడీపీ నేతలపై గొడ్డళ్లతో దాడి రాక్షస చర్య
- బాధ్యులైన వైసీపీ నేతలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

అమరావతి: జగన్‌రెడ్డి గద్దెనెక్కినప్పటి నుంచి పల్నాడులో రక్తపుటేర్లు పారిస్తూనే ఉన్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. టీడీపీ నేతలు, కార్యకర్తలే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నారని బుధవారం ఒక ప్రకటనలో రవీంద్ర మండిపడ్డారు. మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గొట్టిపాళ్లలో టీడీపీ నేతలపై వైసీపీ నేతలు గొడ్డళ్లతో దాడి చేసి భయోత్పాతం సృష్టించడాన్ని తీవ్రంగా ఖండించారు. గొడ్డళ్లతో టీడీపీ నేత రాణబోయిన బాబు రాళ్లు నరికివేయడం రాష్ట్రంలో రాక్షస పాలనకు నిదర్శనం. ఈ దాడిలో పలువురు టీడీపీ నేతలకు గాయలయ్యాయి. టీడీపీ నేతల ఇళ్లపై పడి రాళ్లు, కర్రలతో దాడి చేయడమే కాకుండా మహిళలను భయభ్రాంతులకు గురిచేయడం అమానుషం. వైసీపీ రాక్షస చర్యలతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీసే పరిస్థితి ఏర్పడింది. టీడీపీలపై జరుగుతున్న దాడులకు ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారు? ఓటమి



భయంతోనే మాచర్లలో వైసీపీ నేతలు విధ్వంసం సృష్టిస్తున్నారు. జగన్ రెడ్డి పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయనేందుకు వెల్దుర్తి మండలంలో జరిగిన ఘటనే నిదర్శనం. దాడి జరుగుతున్నప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం అప్రజాస్వామిక పాలనకు నిదర్శనం. తక్షణమే టీడీపీ నేతలపై మారణాయుధాలతో దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. బాధితులకు టీడీపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# తిరుమల కాలిబాట భక్తులకు రక్షణ కల్పించాలి: హైకోర్టు

**లక్షిత కుటుంబానికి మరో 15 లక్షలు ఇచ్చే అంశాన్ని పరిశీలించండి**



అమరావతి: తిరుమలకు కాలిబాటలో వచ్చే భక్తులకు.. అలిపిరి నుంచి తిరుమల వరకు రక్షణ కల్పించాలని హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అటవీ శాఖ, టీటీడీ అధికారులు ఎటువంటి రక్షణ చర్యలు కల్పించారనే అంశంపై మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశాలిచ్చింది. తిరుమల కాలిబాటలో భక్తులపై చిరుతల దాడికి సంబంధించి బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. చిరుత దాడిలో మృతి చెందిన చిన్నారి లక్షిత కుటుంబానికి రూ. 15 లక్షల ఆర్థిక సహాయం ఇచ్చామని టీటీడీ తరపు న్యాయవాది చెప్పారు. క్రూరంగా జరిగిన చిరుత దాడిలో మరణించిన లక్షిత కుటుంబానికి రూ. 15 లక్షలు చాలవని, సహాయం పెంచాలని న్యాయస్థానం ఆదేశించింది. భక్తులకు రక్షణ కల్పించాల్సిన టీటీడీ కర్రలు ఇవ్వడం ఏమిటని న్యాయవాది యలమంజుల బాలాజీ వాదించారు. వన్య ప్రాణుల కదలికలకు అవసరమైతే అండర్ పాస్‌లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఇరువైపు వాదనలు విన్న హైకోర్టు.. భక్తుల రక్షణకు ఎటువంటి చర్యలు తీసుకున్నారనే అంశంపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది.

## ఐ ప్యాక్ సర్వే లీక్‌తో వైసీపీలో ఆందోళన

అమరావతి: జగన్ రెడ్డి నియమించుకున్న ఐ ప్యాక్ సంస్థ నిర్వహించిన సర్వే లెక్కలు, ఇటీవల సీ ఓటర్ ప్రకటించిన సర్వేకు చాలా దగ్గరగా ఉన్నాయి. జనసేన, టీడీపీ కలిస్తే వైసీపీ స్థానాలు గల్లంతేనన్న సీ ఓటర్ సర్వే తెలిపింది. టీడీపీ ఒంటరిగా పోటీచేసినా 15 లోక్‌సభ స్థానాలు వస్తాయని తెలిపింది. ఐప్యాక్ సర్వే కూడా ఇంచుమించు అలానే ఉంది. ఈ సర్వే లీక్ కావడంతో వైసీపీలో ఆందోళన మొదలైంది. వైసీపీకి భంగపాటు తప్పదని ఆ సర్వే అంచనా వేసింది. ఈ నేపథ్యంలో నష్ట నివారణ కోసం జాతీయ సంస్థలతో అబద్ధాలను ప్రచారం చేసేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. జగన్ యూకే పర్యటనకు అనుమతిపై నిర్ణయం నేటికి వాయిదా వేసిన సీబీఐ కోర్టు హైదరాబాద్: ముఖ్యమంత్రి జగన్ యూకే పర్యటనకు అనుమతిపై సీబీఐ కోర్టు నిర్ణయం గురువారానికి వేసింది. సెప్టెంబర్ 2న లండన్‌లోని తన కూతురును చూసేందుకు వెళ్ళడానికి అనుమతి ఇవ్వాలని, ఇందుకు దేశం విడిచి వెళ్లరాదన్న తన బెయిల్ షరతులను సడలించాలని జగన్ తన పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కోరిన సీబీఐ బుధవారం వాదనలు వినిపించింది. విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వవద్దని కోర్టుకు విన్నవించింది. వాదనల అనంతరం విదేశీ పర్యటనకు అనుమతిపై నిర్ణయాన్ని గురువారానికి వాయిదా వేసింది. మరోవైపు యూకే, యూఎస్, జర్మనీ, దుబాయ్, సింగపూర్ పర్యటనకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సీబీఐ కోర్టులో విజయసాయిరెడ్డి పిటిషన్ దాఖలు చేయగా, ఈ రోజు వాదనలు ముగిశాయి. విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వవద్దని కోర్టును సీబీఐ కోరింది. ఈ రోజు వాదనలు ముగియడంతో న్యాయస్థానం తన నిర్ణయాన్ని రేపటికి వాయిదా వేసింది.

## జగన్ భజనలో ఉద్యోగ సంఘ నేతలు: జవహర్



అమరావతి: చర్చల పేరుతో కాలయాపనకే ప్రభుత్వం చూస్తోందని టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. ఉద్యోగ సంఘనాయకులు చట్టసభల్లో సభ్యత్వం కోసం చూస్తున్నారని ఆరోపించారు. సంఘనాయకుల్లో సీపీఎస్ ఉద్యోగులు లేరు. సీపీఎస్ ఉద్యోగుల వెతలు చర్చలకు వెళ్లిన వారికి లేవు. జగన్ భజనకు ఇచ్చిన ప్రాధాన్యత హక్కుల సాధనకు ఇవ్వటం లేదని జవహర్ అన్నారు.

# మహిళల ఆత్మగౌరవానికి ఆరాటపడేది చంద్రబాబే: అనిత

**- రక్షాబంధన్ సాక్షిగా జగన్‌రెడ్డి పతనానికి మహిళలు నాంది పలకాలి**



అమరావతి: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు మొదటగా బలైంది మహిళలేనని తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన 'మహాశక్తి - రక్షాబంధన్' కార్యక్రమంలో అనిత మాట్లాడుతూ మహిళల భద్రత, భరోసాకు నాది గ్యారెంటీ అంటున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు. ఎన్ని అవమానాలు, అడ్డంకులు ఎదురైనా చంద్రబాబు ఎప్పటికీ మహిళా పక్షపాతే. మాట్లాడితే జగన్ రెడ్డి నా అక్కచెల్లె మ్మలు అంటాడు.. సొంత చెల్లే రాఖీ కట్టడానికి ఆయన వద్దకు రాలేదంటే ఎలాంటి వాడో అర్థం చేసుకోవాలి. తల్లిని, చెల్లిని తన వద్ద ఉంచుకొని వారిని కాపాడలేని వ్యక్తి మనలాంటి వారికి న్యాయం చేస్తాడనుకోవడం మూర్ఖత్వమే. ఆడబిడ్డలు బోరున ఏడుస్తున్నా, వారి తాళి బొట్లు తెగుతున్నా, వారి మానప్రాణాలు బలైపోతున్నా జగన్ రెడ్డికి తన కల్తీ మద్యం, గంజాయి, మాదకద్రవ్యాల అమ్మకాలే ముఖ్యమయ్యాయి. రక్షా బంధన్ సాక్షిగా ఒకటే చెబుతున్నాం... జగన్ రెడ్డి పని అయిపోయింది. తెలుగుమహిళలు జగన్ పతనానికి నాంది పలకబోతున్నారు. జగన్ రెడ్డి అవినీతి, దోపిడీ, దుర్మార్గాలు, విధ్వంసాలు, నయవంచనకు బలై విలపిస్తున్న తెలుగుమహిళలంతా ఒక్కసారి గొంతెత్తి జై చంద్రన్న అని నినదిస్తే, జగన్ రెడ్డి భయంతో కుర్చీ దిగి పారిపోతాడు. మహాశక్తి రూపంలో ప్రతి మహిళలకు మంచి చేయడమే లక్ష్యంగా, ఆడబిడ్డల భవిష్యత్, భద్రతే పరమార్థంగా, వారికి భరోసా కల్పించడానికి చంద్రబాబు ముందుకొచ్చారు. మహిళా శక్తి, చైతన్యం, ఆర్థికాభివృద్ధితోపాటు, మహిళల ఉనికి, రక్షణ.. వారి గౌరవ మర్యాదల కోసం పాటుపడిన ఏకైక నాయకుడు దేశంలో చంద్రబాబునాయుడు ఒక్కరే. 2047 విజన్ తో ముందుకొచ్చిన టీడీపీ అధినేతకు చేతులెత్తి మొక్కుతున్నాం. ఆయన అనుకున్నది అనుకున్నట్లు జరిగితే, 2047కి మన రాష్ట్రం నిజంగా దేశంలోనే నంబర్-1 అవుతుంది. 2047 నాటికి మనం ఎవరం ఉన్నా, లేకపోయినా చంద్రబాబు ఆలోచనా ఫలాలు అప్పటితరానికి అందుతాయి. విద్యాదీవెన సాయం చంద్రబాబుకి ఇస్తా మని నిన్న ఒకరు అన్నారు. మా నాయకుడికి విద్యాదీవెన ఇవ్వాలంటే జగన్ రెడ్డి అస్తులు, అంతస్తులు ఏవీ సరిపోవని గుర్తుంచుకోండి. చంద్రబాబుకు విద్యాదీవెన ఇప్పిస్తామంటున్న తల్లుల్లారా.. ముందు మీరు జగన్ రెడ్డితో ప్రైవేట్ డిగ్రీ కట్టించండి. అమరావతి మహిళల్ని కాళ్లతో, పోలీసులతో తన్నించిన చరిత్ర జగన్ రెడ్డిది. ఆడబిడ్డల మానప్రాణాలు పోతున్నా వారిని కనికరించని దుస్థితి జగన్ రెడ్డిది. చంద్రబాబుకి రాఖీలు కట్టడానికి వచ్చిన మహిళా సమూహాన్ని చూస్తుంటే, ఆయనకున్న మహిళాబలం ఏంటో అర్థమవుతుంది. చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేయడంలో రానున్న ఎన్నికల్లో మహిళలదే కీలకభూమిక అని గుర్తుంచుకోండి. మన భవిష్యత్‌కు, మన పిల్లలు, భావితరాల భవిష్యత్‌కు గ్యారెంటీ ఇవ్వగలిగే ఏకైక నాయకుడు చంద్రబాబునాయుడొక్కడేనని అనిత స్పష్టం చేశారు.

# మహాశక్తి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపు**



నెల్లూరు (చైతన్యరథం): టీడీపీ మహిళ సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన మిని మేనిఫెస్టోలోని ప్రధాన అంశమైన మహాశక్తి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ ప్రవేశపెట్టిన దీపం పథకం, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ఇంటింటికి వెళ్లి మహిళలకు వివరించాలని కోరారు. బుధవారం సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండలం లింగంపల్లి గ్రామంలో నిర్వహించిన రచ్చబండ, మహాశక్తి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టోను వివరించారు. సోమిరెడ్డి చేపట్టిన యాత్రకు ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని సోమిరెడ్డి కోరారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని వ్యవస్థలు భ్రష్టుపట్టాయన్నారు.

# 200 రోజులకు లోకేష్ యువగళం సందర్భంగా...

**రాష్ట్ర వ్యాప్తంగా నేడు సంఘీభావ యాత్రలు**

అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గురువారం అన్ని నియోజకవర్గాలలో మూడు కిలోమీటర్ల మేర సంఘీభావ పాదయాత్రలు నిర్వహించాలని టీడీపీ పిలుపునిచ్చింది. ఈ ఏడాది జనవరి 27న ప్రారంభమైన యువగళం... గురువారం నాటికి 200 రోజులు పూర్తికానుంది. 400 రోజుల్లో 4వేల కి.మీ.లు చేరుకోవాలని తొలుత నిర్ణయించగా... నిర్దేశిత లక్ష్యానికంటే ముందుగానే రోజుకు 13.5 కి.మీ.ల పాదయాత్ర చేస్తూ లోకేష్ దూసుకుపోతున్నారు. 200 రోజులుగా సాగుతున్న యువగళం పాదయాత్ర... 77 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2710 కి.మీ.లు పూర్తయింది. ఎండనకా, వాననకా పట్టువదలని విక్రమార్కుడిలా సాగుతున్న యువనేత లోకేష్ కు ప్రాంతాలతో సంబంధం లేకుండా జనం బ్రహ్మరథం పడుతున్నారు. అభిమానుల తాకిడితో చేతులకు గాయాలైనా, భుజం నొప్పి బాధిస్తున్నా అనివార్యమైన సందర్భాల్లో మినహా ఇప్పటివరకు విశ్రాంతి కోసమని ఏ ఒక్కరోజూ యాత్రకు విరామం ప్రకటించలేదు. అందరి అంచనాలను తలకిందులుచేస్తూ లక్షలాది ప్రజలు యువగళంలో భాగస్వాములై తమ గొంతుకను విన్పిస్తున్నారు. యువగళానికి ప్రభంజనంలా తరలివస్తున్న జనసందోహం అధికారపార్టీ పెద్దలకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. లోకేష్ అనుక్షణం జనంలో మమేకమవుతూ, తనను కలిసే వివిధవర్గాల ప్రజలు చెప్పే సమస్యలను ఓపిగ్గా వింటూ నేనున్నానన్న భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్న తీరు విపరీతంగా ఆకర్షిస్తోంది. 200రోజుల పాదయాత్రలో యువనేత లోకేష్ కు 3813 వినతిపత్రాలు అందగా, లక్షలాది ప్రజలు నేరుగా కలుసుకొని తమ సమస్యలు చెప్పుకున్నారు. 200రోజుల యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ కోటిమంది ప్రజలకు కనెక్ట్ అయ్యారు. 77 అసెంబ్లీ నియోజకవర్గాలు, 185 మండలాలు, మున్సిపాలిటీలు, 1675 గ్రామాలను స్పృశిస్తూ యువగళం జైత్రయాత్ర కొనసాగింది. ఇప్పటివరకు 64 బహిరంగసభల్లో యువనేత లోకేష్ ప్రసంగించగా, 132 ముఖాముఖి సమావేశాలు, 8 రచ్చబండ, 10 ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొని వివిధవర్గాల సమస్యలు తెలుసుకున్నారు.



ఏలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి బడేటి చంటి కుమార్తె వివాహానికి హాజరై వధూవరులు రమ్య శ్రీ, ఆశ్రిత్‌లను ఆశీర్వదించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు

## హోన్నంపల్లిలో మహాశక్తి కార్యక్రమం

- పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జి జికె పార్థసారథి



హోన్నంపల్లి (చైతన్యరథం) : సత్య సాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పెను కొండ నియోజకవర్గ ఇంఛా ర్జి బి.కె. పార్థసారధి ఆదేశాల మేరకు పరిగి మండలం, హోన్నం పల్లి గ్రామంలో మహాశక్తి కార్యక్రమంలో భాగంగా భవిష్య త్తుకు గ్యారంటీ అను కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఇంటింటికీ తిరిగి టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మిని మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికలలో టీడీపీ విజయానికి సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డి.లక్ష్మిరెడ్డి, వాల్మీకి సాధికార రాష్ట్ర కమిటీ సభ్యుడు ఈశ్వర్, జిల్లా రైతు విభాగం అధికార ప్రతినిధి శ్రీనివాసరెడ్డి, జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి శేఖర్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు లలితమ్మ, ప్రధాన కార్యదర్శి అనూరాధ, టీఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో పరిటాల రవిది చెరగని ముద్ర

- ఘనంగా పరిటాల రవి జయంతి కార్యక్రమం





రాప్తాడు (చైతన్యరథం): దివంగత నేత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల ఘాట్ వద్ద పెద్ద ఎత్తున రవి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇక్కడ వందలాదిగా తరలివచ్చిన అభిమానులు ఘాట్ వద్ద నివాళు లర్పించారు. అనంతరం పరిటాల సునీత చేతుల మీదుగా అందరికీ మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా సునీత శ్రీరామ్ మాట్లాడుతూ పరిటాల రవి బ్రతికినన్ని రోజులు పేద ప్రజల కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు. ఆయన కొందరు పెత్తందారులు, దౌర్జన్య పరులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారన్నారు.

తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన తర్వాత పెనుకొండ రాప్తాడు నియోజకవర్గాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారన్నారు. ముఖ్యంగా రైతులు వలసలు వెళ్లకుండా అన్ని ప్రాంతాలకు నీరు అందించాలని ఆ రోజుల్లో ఎంతో పరితపించారని సునీత అన్నారు ఆయన ఆశయ సాధన కోసం పరిటాల కుటుంబంతో పాటు అభిమానులంతా ముందుకు నడుస్తారని ఆమె స్పష్టం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

## టీడీపీ అధినేత చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన తిప్పేస్వామి



విజయవాడ (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నవ్యాంధ్రప్రదేశ్ సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తన నివాసం ఉండవల్లిలో మడకశిరనియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. తిప్పేస్వామి మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గ పార్టీ పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో మడకశిర టీడీపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. మొన్న జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికలలో నియోజకవర్గంలో మూడు వార్డులకు అగలి, అమరాపురం మండలంలో నిద్రగట్టా, గుడిబండ మండలలో గునేమోరుబాగలు పంచాయతీలలో ఉప ఎన్నికలు జరిగితే అ మూడు వార్డులను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుగు దేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నిర్వహి స్తున్న అన్ని కార్యక్రమాలలో ప్రస్తుతం కెఎస్ఎస్ (కుటుంబ సాధికార సారథులు,) కానీ మహాశక్తి కార్యక్రమం కానీ, ఇదేం కర్మ ,రచ్చబండ కార్యక్రమం,హౌస్ మ్యాపింగ్, బిఎల్‌ఏ ఫారం లు, మరియు ఓటర్ వెరిఫికేషన్ ఫేజ్-1,ఫేజ్-2, 100% పూర్తయిన సందర్భంగా మరియు మడకశిర నియోజకవర్గంలో జిల్లాస్థాయి ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినందుకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామిని ప్రత్యేకంగా ప్రశంసించారు. రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి అత్యధిక మెజారిటీతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని రావాలని తెలియజేశారు. మరియు మడకశిర నియోజకవర్గ పార్టీ పరిస్థితుల గురించి దిశా నిర్దేశం చేశారు.

## తోట త్రిమూర్తులపై అధినేత చేసిన ఆరోపణలన్నీ వాస్తవాలే..!

- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు



మండపేట (చైతన్యరథం) : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుపై చేసిన ఆరోపణలన్నీ వాస్తవాలేనని, ఎం.ఐ.జి పేరుతో రైతులకు నోటీసులు ఇచ్చి వారి భూములలో లే అవుట్ వేసిన విషయం వాస్తవమా కాదా? కాదా అని కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రశ్నించారు.ముందుగా కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పతివాడ రాణి అధ్యక్షతన, కౌన్సిల్ హాల్లో జరిగింది. ఈ సమావేశమునకు ఎక్స్ అఫిషియో సభ్యులుగా శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 3వ వార్డు కౌన్సిలర్ యరమాటి గంగరాజు మాట్లాడుతూ దాదాపు నాలుగు వేల మందికి ఇంకా టిడ్కో ఇళ్లను ఇవ్వాల్సి ఉందని, అవి ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ త్రిపర్ణ రామ్ కుమార్ మాట్లాడుతూ.. డిసెంబర్ నెలాఖరు నాటికి అందిస్తామని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ గతంలో సెప్టెంబర్ లోగా ఇళ్లను అందిస్తామని సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి జగన్ చెప్పారని, అయితే ఇప్పుడు ఇంకా ఆలస్యం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. మొదటి ఫేజ్ కు సంబంధించి ఒక 20 రోజుల పని మాత్రమే మిగిలి వుందని , త్వరలోనే వాటిని పూర్తి చేసి అందిస్తామని కమిషనర్ తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ పని చేస్తే 20 రోజులలో పనిపూర్తవుతుందని, తాను మూడు సంవత్సరముల క్రితమే చెప్పడం జరిగినదని, ఇప్పటికైనా 20 రోజుల పనివుందని ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు అంటూ ఎద్దేవా చేశారు. అజెండాలో మాస్టర్ ప్లాన్ అంశం చర్చకు రాగా 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాథం మాట్లాడుతూ అసలు మాస్టర్ ప్లాన్ ఎక్కడ ఉందో తెలియజేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు స్పందిస్తూ మండపేట పర్యటనకు వచ్చిన సందర్భంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అనేక అసత్య ఆరోపణలు చేశారని, ఎం.ఐ.జీ భూములు, మాస్టర్ ప్లాన్‌లలో తప్పులు జరిగినట్లు ఆరోపించడం సముచితం కాదని నిశితంగా విమర్శించారు. దీనిపై 9 వ వార్డు కౌన్సిలర్ చిన్న చౌదరి మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ను పలుసార్లు మార్పులు చేర్పులు చేశారని, దీనిపై చాలానే అవినీతి ఆరోపణలు వినిపి స్తున్నాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ మిడిల్ ఇన్ కమ్ గ్రూప్ భూముల సేకరణ నిమిత్తం తహసీల్దార్, ఆర్డీవోలు రైతులతో సమావేశాలు జరిపి వారిని బెదిరించడం వాస్తవమా కాదా అని, అదే భూములలో మీరు లే అవుట్ వేసిన విషయం వాస్తవమా కాదా ప్రశ్నించారు. మాస్టర్ ప్లాన్ కాపీలు తమకు ఇవ్వాలని కోరినా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మాస్టర్ ప్లాన్ ప్రాసెస్‌ను అవ్వకుండా మూడు సంవత్సరముల నుంచి శ్రీ తోట అడ్డు పడుతున్న విషయం వాస్తవమా కాదా? ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారో చెప్పాలని కమిషనర్ ను నిలదీశారు. దీనికి కమిషనర్ సమాధానం చెప్పకుండా నీళ్ళు నములుతూ త్వరలోనే ఆ పనులు పూర్తి చేసి కౌన్సిల్ దృష్టికి తీసుకువస్తామని తెలిపారు. ఈ కౌన్సిల్ సమావేశంలో 4వ వార్డు కౌన్సిలర్ గుండు రామతులసి, 10వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి శిరంగి జ్యోతి, 17వ వార్డు కౌన్సిలర్ కాళ్ళకూరి స్వరాజ్య భవాని, 21వ వార్డు కౌన్సిలర్ చింతలపూడి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## అటవిక రాజ్యాన్ని తలపిస్తున్న మాచర్ల నియోజకవర్గం

- నిత్యం దాడులతో క్షణక్షణం... భయం.... భయం
- వెల్దుర్తి మండలం, గొట్టిపాళ్లలో జరిగిన దాడికి వైసీపీ ఎమ్మెల్యే బాధ్యత వహించాలి
- ఎం. ధారు నాయక్



గొట్టిపాళ్ల (చైతన్యరథం) : మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం, గొట్టిపాళ్లలో మంగళవారం టీడీపీ నేతలపై వైసీపీ నేతలు గొడ్డళ్లతో దాడి చేయడం రాక్షస చర్య అని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం. ధారు నాయక్ మండిపడ్డారు. వైసీపీ గద్దెనెక్కినప్పటి నుంచి పల్నాడులో రక్తపుటేర్లు పారిస్తున్నారని... టీడీపీ నేతలు, కార్యకర్తలే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ దాడులకు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బాధ్యత వహించాలని ధారు నాయక్ డిమాండ్ చేశారు. గొట్టిపాళ్ల ఘటనను ఖండించిన ఆయన అటవిక రాజ్యాన్ని తలపిస్తున్న మాచర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే పిన్నెల్లి అరాచకాలకు అంతేలేకుండా పోయిందని, శాంతి భద్రతలు కాపాడటంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే పోలీసులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. మాచర్లలో ఇప్పటికే అనేకసార్లు టీడీపీ శ్రేణులపై వైసీపీ గూండాల దాడులు, పార్టీ నేతల ఇళ్లు, పార్టీ కార్యాలయాలకు నిప్పు పెట్టిన ఘటనలను చోటుచేసుకున్నాయన్నారు. ఇప్పటికే అనేక మంది టీడీపీ కార్యకర్తలను వైసీపీ ప్రభుత్వం పొట్టనబెట్టుకుందని, వైసీపీ నేతలు అరాచకాలు చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ఎస్పీ, డీజీపీ ఎక్కడ ఉన్నారు? ఎందుకు స్పందించడం లేదు? అని నిలదీశారు. రాష్ట్రంలో దిగజారిన శాంతి భద్రతల పరిస్థితికి ఇది అద్దం పడుతుందన్నారు. ఇలాంటి చర్యలకు వైసీపీ నేతలు ఇంతకు ఇంత మూల్యం చెల్లించక తప్పదన్నారు. గొట్టిపాళ్ల లాంటి సమస్యాత్మక గ్రామంలో జాతర జరుగుతుంటే పోలీసులు కనీసం బందోబస్తు ఎందుకు ఏర్పాటు చేయలేదు? బందోబస్తు ఉంటే ఇలాంటి ఘటన జరిగేది కాదన్నారు. వైసీపీ మూకల దాడిలో గాయపడిన టీడీపీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని ధారునాయక్ వెల్లడించారు.



తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో కపిలతీర్థం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తిరుపతి నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలకు మరియు, డివిజన్ కమిటీల కు బాబు షూరిటీ - భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం పై అవగాహన కల్పించే విధంగా స్టేట్ పార్టీ ఆఫీస్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇంచార్జ్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్, అరెస్టుల రాజ్యంగా ఆంధ్రప్రదేశ్

**- మైనింగ్, ఇసుక, మద్యం మాఫియా చేతుల్లో ఏపీ : ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో పోలీస్, అరెస్టుల రాజ్యం నడుస్తోందని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. సీఎం జగన్ అరాచకం.. బ్రిటీష్ రోజుల కంటే దారుణంగా ఉందని.. ఇలాంటివారికి ప్రజాస్వామ్యంలో చోటులేదని ప్రత్తిపాటి అన్నారు. సీఎం జగన్‌కు రాజ్యాంగం అంటే కనీసం గౌరవం లేదని... పౌరహక్కులను పీడించుకు తింటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైకాపా ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, విపక్షాలు ఏమైనా నిరసనల ప్రదర్శనలకు పిలుపునిచ్చినా మహాపాపమన్నట్లు- పోలీసులు ప్రతిపక్ష నేతల ఇళ్ల తలుపులు తడుతున్నారని.. గృహనిర్బంధాలు, అరెస్టులతో విరుచుకుపడుతున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణగా ఉండాల్సిన డీజీపీ ముఖ్యమంత్రిని మించిన నియంతలా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రత్తిపాటి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇసుక సత్యాగ్రహంలో భాగంగా విజయవాడ డీఎంజీ కార్యాలయం వద్ద నిరసనకు వెళ్లకుండా తెదేపా నేతలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఇసుక మాఫియా చెలరేగి పోతున్నా కనీసం ఫిర్యాదు చేయడానికి కూడా అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జేపీ సంస్థ ముసుగులో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా తెదేపా నేతలను గృహనిర్బంధించడం అత్యంత దుర్మార్గమన్నారు. యుద్ధానికి వచ్చినట్లుగా టీడీపీ నేతల ఇళ్లను ముట్టడించి నిర్బంధిస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు మంచీ చెడ్డా లేదని... జగన్‌కు తొత్తుల్లా పనిచేస్తూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. మైనింగ్, ఇసుక, మద్యం మాఫియా చేతుల్లో రాష్ట్రం నలిగిపోతోందన్నారు. జగన్‌కు ఒక్క అవకాశం ఇస్తేనే సహజ వనరులు ఊడ్చేసి.. ప్రజల జీవితాల్ని రోడ్డున పడేశాడని.. ఇంకో ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్నే అమ్మేస్తాడని ప్రత్తిపాటి ఆరోపించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను నియంత్రించకపోతే పోరాటం మరింత ఉద్ధృతం చేస్తామని ప్రత్తిపాటి హెచ్చరించారు.

## ఇసుక దోపిడిపై మైన్స్‌కి విజ్ఞాపన ఇవ్వడానికి వెళ్లనున్న

# టీడీపీ నాయకులను నిర్బంధించడం హేయమైన చర్య

**- మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఆగ్రహం**



జగ్గయ్యపేట (చైతన్యరథం): రాష్ట్రంలో ఇసుక దోపిడీపై మైనింగ్ హెడ్‌క్వార్టర్ అయిన డైరెక్టర్ ఆఫ్ మైన్స్ కార్యాలయాన్ని సందర్శించి డైరెక్టర్ ఆఫ్ మైన్స్‌కి విజ్ఞాపన ఇవ్వడానికి రాష్ట్రవ్యాప్తంగా బయలు దేరిన మా నాయకులందరినీ నిర్బంధిం చడం అమానుషం మని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఆగ్రహం వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట నియోజక వర్గంలో విలేఖరుల సమావేశంలో రఘురాం మాట్లాడు తూ.. గత మూడు రోజులుగా తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దోపిడీ ఏ రకంగా జరుగుతుందనేది ప్రజ లందరికి తెలియజేయాలని పార్టీ కార్యక్రమాన్ని నిర్దేశించు కున్నాము, కానీ మూడు రోజులుగా మా నాయకులు అందరినీ ఇళ్లలోంచి బయటకు రాకుండా ఈ ప్రభుత్వం నిర్బంధం చేస్తుందని, ఇసుక గుట్టలను రాత్రిపూట తరలించడం ప్రజలందరికీ తెలుసునని ఆయన అన్నారు. గత నాల్గున్నర ఏళ్ళుగా ఇదే జరుగుతుందని ఆయన వాపోయారు. అధికారం లోకి రాగానే అనాటి చంద్రబాబు యొక్క ఇసుక విధానాన్ని ముందుగా ఆపేసి, సంవత్సరంపాటు రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులకు ఆత్మహత్యలు చేసుకునేలా పరిస్థితులు వైసీపీ ప్రభుత్వం నెలకొల్పి ఆ తరువాత ఇసుక పాలసీని మార్చడం జరిగిందని అయన అన్నారు. ఉచితంగా చంద్రబాబు ఇసుక ఇస్తే, వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాకు మేలు చేయబోతున్నామని కాంట్రాక్టర్‌కు ఇచ్చి గత మూడు సంవత్సరాలుగా కాంట్రాక్టర్ పూర్తిగా ఎక్కడా పనిచేయ నివ్వలేదనేది నేడు వైసీపీ బండారం బయటపడింది.

బయటకేమో ప్రజలకి, ప్రతిపక్షాలు విమర్శించ కుండా ఒక గ్లోబల్ టెండర్‌ని పిలిచామని జేపీ వెంచర్స్ అనే కంపెనీకి ఇచ్చినట్లు కనపడుతూ లోపలేమో తమ బంధువు లు, మిత్రులున్న ఆ సబ్ కాంట్రాక్టర్ వ్యవస్థను తీసుకొచ్చి ఎంత దోచుకున్నారో లెక్కలు లేని పరిస్థితి, మొన్న మేలో ఆ కాంట్రాక్ట్ అయిపోయిన తర్వాత ఈరోజున ఎవరు చేస్తున్నారు, ప్రభుత్వ సంస్థలు చేస్తున్నాయా? మైనింగ్ డిపార్ట్‌మెంట్ చేస్తున్నాయా? ఆ సబ్ కాంట్రాక్టర్లే నడుపుతు న్నారా? అనేది తెలియనివ్వకుండా ఇసుకను దోచేస్తున్నారని విమర్శించారు. కింద స్థాయిలో ఎమ్మెల్యేలు, వాళ్ల అనుయాయులు, రేపు ఎన్నికలు రాబోతున్నాయి కాబట్టి మీ ఇష్టమొచ్చినట్లుగా అనధికారంగా అమ్ముకోండని చెప్పినట్లుగా ప్రభుత్వమే దీన్ని చూసి చూడనట్లుగా వదిలేస్తున్నది మనకు కనపడుతున్న వాస్తవమని ఆయన అన్నారు. చంద్రబాబు ఈ నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో 40వేల కోట్ల ఇసుకను దారిమళ్లించారని, ఇవన్నీ వైసీపీ నాయకుల జేబుల్లోకి వెళ్లాయని, ఈ ఇసుక మాఫియా చేతుల్లోంచి తాడేపల్లి ప్యాలెస్‌లు కట్టకట్టలుగా డబ్బు క్యాష్ రూపేణా అక్కడి చేరుతున్నాయని ఆరోపణ చేస్తే దానికి ఈ రోజుకి వైసీపీ పార్టీ/ ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వలేకపోయింద న్నారు. మద్యం పాలసీ ద్వారా వేలకోట్ల రూపాయలను దోచుకున్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి షేక్. అన్వర్, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ కురకంటి సైదులు, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గింజుపల్లి రమేష్‌లు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్ రైటర్స్, వెండర్స్‌కు సంఘీభావం తెలిపిన మాలేపాటి



కావలి (చైతన్యరథం): కావలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా జరుగుతున్న డాక్యుమెంట్ రైటర్స్, వెండర్స్ యొక్క దీక్ష శిబిరాన్ని ఈరోజు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సందర్శించి వారికి సంఘీభావం తెలియ జేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ లక్షలాది మంది జీవితాలతో ఆటలాడుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చివరి దశలో ఉన్నారని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తమ వృత్తికి ఎటువంటి ఆటకం కలగకుండా చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. తమ పోరాటానికి అవసరమైన సహాయ సహకారాలు అందిం చి, వారికి సంఘీభావం తెలుపుతూ... అండగా ఉంటానని పేర్కొన్నారు.



ఓటర్ జాబితాలో అక్రమాలు తేల్చాలని ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్‌జిల్లా టీడీపీ నేత లింగమనేని శివరామ ప్రసాద్, యేదుపాటి రామయ్య జిల్లా కలెక్టర్‌ను కోరారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డిల్లీరావు, డిఆర్ఓ మోహన్ కుమార్ ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల వారిని సమానంగా చూశాం

**- కొండెవరంలో మహాశక్తి కార్యక్రమంలో పాల్గొన్న వర్మ**



పిఠాపురం (చైతన్యరథం) : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్ని చోట్ల అభివృద్ధి చేసి అన్ని వర్గాల వారిని సమానంగా చూసామని వర్మ తెలిపారు. యు.కొత్తపల్లి మండలం కొండెవరం (సొంటీ వారి పాకలు) గ్రామంలో మహాశక్తి ,రాఖీ పౌర్ణమి కార్యక్రమం వర్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మహిళలు అందరు వర్మకి రాఖీలు కట్టారు. వర్మ మాట్లాడుతూ.. భవిష్యత్తుకు గ్యారంటీ సూపర్ సిక్స్ కార్యక్రమాలు, మహాశక్తి ద్వారా మహిళలకు అందే పథకాలు తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం మరియు ఉచిత బస్సు ప్రయాణం గురించి అందరికీ వివరించడం జరిగింది. జగన్ ఇచ్చే పథకాలు కన్నా, చంద్రబాబు మహానాడు వేదికగా ప్రకటించే టీడీపీ పథకాలు బాగున్నాయని ప్రజలకు నచ్చే, మెచ్చే పథకాలను వారికి వివరించాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనిసెట్టి సత్యానంద రెడ్డి, గాది రాజుబాబు, వేమగిరి రాంబాబు, కటారి రాజుబాబు,బత్తుల చైత న్య రాజేష్,గాది సత్తిపండు, కురాకుల సుధాకర్, వాసంసెట్టి నరసిం హ మూర్తి,గుతుర్తి రమణ,గుతుర్తి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## "బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- ఇన్‌ఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం, పరిశీలకులు రామారావు**







రామచంద్రపురం (చైతన్యరథం): వచ్చే నెల 4వ తేదీన నుంచి జరిగే "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమంపై నియోజకవర్గ సభ్యులకు రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం, అసెంబ్లీ పరిశీలకులు కాకినాడ రామారావు దిశా నిర్దేశం చేసి, విజయవంతం చేయాలని కోరారు. చోడవరం నూతన స్వగృహం వద్ద రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులు కాకినాడ రామారావు పాల్గొన్నారు. అనంతరం వచ్చే నెల 4వ తేదీన నుంచి జరిగే "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమంపై క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు బూత్ కన్వీనర్‌లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో పరిశీలకులు రామారావు, ఇన్‌చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లా డుతూ.. రాష్ట్రంలో వచ్చే నెల 4వ తేదీ నుంచి జరిగే బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంపై బూత్ కన్వీనర్లు అందరూ అవగాహన పెంచుకొని బూతులోని ప్రతి ఇంటికి వెళ్లి మన సంక్షేమ పథకాలు వారికి వివరించాలని రాబోయే రోజుల్లో నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన పథకాల గురించి ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని తెలిపారు.

రాబోయే 45 రోజులు ఏ రకంగా పనిచేయాలో దిశ నిర్దేశం చేసిన రెడ్డి సుబ్రహ్మణ్యం, ఐటీడీపీ, ఆర్‌టీఎస్ టీం సభ్యులతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరికపాటి సూర్యనారాయణ మూర్తి , చింతపల్లి వీరభద్రరావు మండల పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, వార్డు పార్టీ నాయకులు, క్లస్టర్ , యూనిట్ , బూత్ ఇన్ ఛార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడి కృతజ్ఞత

**- టెక్కలిలో ఆక్సిజ్ ప్లాంట్ ఏర్పాటుపై సంతోషం వ్యక్తం**

టెక్కలి (చైతన్యరథం): టెక్కలి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఎంతో మంది రాజకీయనాయకులు ఉన్నా... ఒక్క టీడీపీ మాత్రమే ప్రజా వైద్యశాలను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందని టెక్కలి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 1982 మార్చిలో తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో ఎన్టీఆర్ ప్రారంభమైన టీడీపీతోనే టెక్కలి నియోజకవర్గంలో అభివృద్ధి మొదలైందనే విషయాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి దృష్టికి తీసుకురావడం ఎంతో సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. 1994లో టెక్కలి నుంచి గెలుపొందిన ఎన్టీఆర్ ఆనాడు టెక్కలిలో మొదటిసారిగా ప్రజల కోసం 100 పడకల ఆస్పత్రిని నిర్మించడం జరిగింది. 2014 వరకు ఇతర ప్రభుత్వాల ఏలుబడిలో ఆస్పత్రి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. 2014 టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు చంద్రబాబు హయాంలో రూ.27 కోట్లతో అత్యాధునిక మౌలిక సదుపాయాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగింది. కరోనా మహమ్మారి విజృంభించడం, ఈ దుర్మార్గ (వైసీపీ) ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపట్ల పూర్తిస్థాయిలో స్పందించకపోవడంతో ప్రజలు ఆక్సిజన్ అందక ప్రాణాలు కోల్పోయారని అచ్చెన్నాయుడు ఆవేదన



వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ ట్రస్టు చైర్మన్‌గా నారా భువనేశ్వరి సుమారు రూ.50 లక్షల విలువ చేసే ఆక్సిజన్ ప్లాంట్‌ను నెలకొల్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ప్రాణవాయువు అందించిన భువనేశ్వరికి టెక్కలి ప్రాంత ప్రజలు ఎంతో రుణపడి ఉంటారని, తమ ప్రాంత ప్రజల తరుపున నేను మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అచ్చెన్నాయుడు తన లేఖలో వెల్లడించారు.

# యువగళాన్ని అడ్డుకోవడమంటే అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని అడ్డుకోవడమే

**- జన చైతన్యయాత్రగా మారిన లోకేష్ పాదయాత్ర**
**- 200 ట్రాక్టర్లతో మన్నవ మోహనకృష్ణ భారీ సంఘీభావ ర్యాలీ**



**గుంటూరు (చైతన్యరథం) :** లోకేష్ యువగళం పాదయాత్రను అడ్డుకోవడం అంటే అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని అడ్డుకొన్న చందమే అవుతుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ అన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజుకు చేరువైన సందర్భంగా గుంటూరులో 200 ట్రాక్టర్లతో భారీ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ... ఒక్కడిగా మొదలై కోట్ల ముందుకి చేరువై సాగుతున్న యువగళం పాదయాత్ర ప్రజాటప్పెనతో గురువారం 200 రోజులు పూర్తి చేసుకొనుందని తెలిపారు. 27-1-2023న కుప్పంలో ఒక్క అడుగుతో మొదలైన పాదయాత్ర చూస్తుండగానే 2600 కిలోమీటర్ల మైలు రాయిని దాటిందన్నారు.

కష్టాల్లో వున్న ప్రజలకు వాస్తవాలు వివరించడానికి ఏది మంచి, ఏది చెడు అనేవిషయాన్ని వివరంగా చెబుతూ వారిని ఆలోచింప చెయ్యడానికే లోకేష్ పాదయాత్రకు శ్రీకారం చుట్టారని అన్నారు. విధ్వంసక పాలనలో అధోగతిపాలైన ఏపీని తిరిగి అగ్రగామిగా నిలిపేందుకు నడుం బిగించిన నారా లోకేష్... పాదయాత్ర మొదలు పెట్టిన దగ్గరనుండి ప్రభుత్వం అడుగడుగునా ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని కేసులు పెట్టినా అధిగమించి యువగళం పాదయాత్రని జన చైతన్యయాత్రగా మార్చేశారని అన్నారు. మండుటెండలోనూ, జోరు వానలోనూ, కాళ్ళు బొబ్బలెక్కినా, చేయి నొప్పితో భాధ పడుతున్నా లెక్క చెయ్యకుండా మొక్క ఓని పట్టుదల, సడలని సంకల్పంతో పాదయాత్ర కొనసాగి స్తాగిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నారు. అఖండమైన ప్రజాధారణ నడుమ లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా సాగుతోందని, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అని మోహన కృష్ణ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# టీడీపీకి మహిళలు పట్టం కట్టాలి

**- గుంటూరులో ఇంటింటికి కోవెలమూడి రవీంద్ర**
**- మహాశక్తి పథకాలను వివరించిన మహిళలు**

**గుంటూరు (చైతన్యరథం) :** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం మహిళలు టీడీపీకి పట్టం కట్టాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ కోయిలమ్మ రవీంద్ర కోరారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 44 డివిజన్లోని నాయుడుపేటలో డివిజన్ అధ్యక్షుడు ఎర్రకుల శ్రీనివాస్ మహిళా అధ్యక్షురాలు దాసరి జ్యోతి క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నసాని బాజీలతో కలిసి మహాశక్తి కార్యక్రమాన్ని కోవెలమూడి రవీంద్ర నిర్వహించారు. రాఖీపౌర్ణమిని పురస్కరించుకుని నియోజక వర్గ మహిళలు కోవెలమూడి రవీంద్రకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.... మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలను ఆకట్టుకుంటు ందని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైసీపీని గద్దె దించాలన్నారు. మహిళల సాధికారత కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏడాదికి మూడు సిలిండర్లు, ఇంట్లో 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500, ఎంతమంది



పిల్లలు చదువుతున్నా ప్రతి ఒక్కరికీ ఏడాదికి రూ.15వేలు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను విస్తృతంగా గ్రామీణ ప్రాంత మహిళలకు చేరవేయడం మహాశక్తి కార్యక్రమ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో పూల విజయలక్ష్మి, సభాపతి విజయలక్ష్మి, నేపాకా పద్మా కరిమూన్, నశీదా, మద్దూరి వెంకటేశ్వరావు, గాలం హనుమంతరావు, సిద్ధార్థ, బాలాజీ, నూతలపాటి సాంబశివరావు, కోటేశ్వరరావు, విజయ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ ఆంధ్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ: భూమా



**నంద్యాల (చైతన్యరథం) :** సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి 45 రోజులపాటు జరిగే "బాబు షూరుటీ ఆంధ్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ"డోర్ టూ డోర్ కార్యక్రమం ఎలా నిర్వహించాలనే విషయం పై ట్రెనింగ్ కార్యక్రమం నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాజీ శాసనసభ్యుడు భూమా బ్రహ్మానంద రెడ్డి , మాజీ మంత్రి ఫరూక్ , మాజీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ దగ్గర హృదయ ఇన్ హెూటల్ నందు నిర్వహించడం జరిగింది. ఏవి సుబ్బరెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ వచ్చే ఎన్నికలలో గెలుపు కృషి చేయాలని అన్నారు. భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ.. అదేవిధంగా రిజిస్ట్రేషన్ ప్రచార కార్యక్రమం కూడా 45 రోజుల పాటు జరుగుతుందని ఈ కార్యక్రంలో క్లస్టర్స్ ఇంచార్జ్ లు,యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జిలు యాక్టివ్ గా పని చేయాలి,గత 5 సంవత్సరాల నుండి వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదురుకొంటున్న సమస్యలను, అభిప్రాయాలను తెలుసుకోవాలని, భవిష్యత్తుకు గ్యారెంటీ లోని పథకాల గురించి ప్రజలకి తెలియజేసి చైతన్య పరిచాల్సిన భాద్యత మన పైన ఉందని తెలిపారు. ఫరుక్ మాట్లాడూతు భవిష్యత్తు గ్యారంటి పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గ క్లస్టర్స్,యూనిట్ ఇంచార్జి లు,బూత్ కన్వీనర్‌లు మరియు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# గడప గడపకు టీడీపీ మేనిఫెస్టోను తీసుకెళ్లాలి : కళా వెంకటరావు

ఎచ్చెర్ల (చైతన్యరథం): టీడీపీ మినీ మేనిఫెస్టో, బాబు ష్యూరిటీ- భవితకు గ్యారంటీ కార్యక్రమాలను గడప గడపకు తీసుకెళ్లేం దుకు గృహ సారధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని మాజీ మంత్రి, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకటరావు అన్నారు. చిలకపాలెంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జీలకు మంగళవారం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. 45 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జీలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు, నాయకులు ముప్పిడి సురేష్, లంక శ్యామ్, కుమరాపు రవి, గొర్లె లక్ష్మణరావు, బల్లాడ అరుణ, సంధ్యా గణపతి, మెండ రాజారావు తదితరులు పాల్గొన్నారు.



# దీపిక అల్ రౌండర్ ప్రతిభ కనబరచడం అభినందనీయం

**- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి**



మడకశిర (చైతన్యరథం): పేదింట పుట్టి అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో రాణించిన దీపిక మడకశిర ప్రాంతంలో పుట్టడం గర్వకారణమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి అన్నారు. మనదేశ అంధుల మహిళా క్రికెట్ జట్టు తరపు ఆడి విజయం చేకూర్చిన ఆమె యావత భారతదేశ కీర్తిని ప్రపంచ వ్యాప్తం చేశారని కొనియాడారు. ఈ మేరకు గుండుమల దీపికకు అభి నందనలు తెలిపారు. మడకశిర నియోజకవర్గంలోని అమరాపురం మండలం, తంబాలహట్టి గ్రామానికి చెందిన చిక్కతిమ్మప్ప, చిత్తమ్మల కమార్తె దీపిక అంధుల భారత మహిళ క్రికెట్ పోటీల్లో అద్భుతంగా రాణించి జట్టుకు విజయం చేకూర్చిందన్నారు. క్రికెట్ క్రీడలో రాణిస్తూ అంధుల భారత మహిళా జట్టుకు ఎంపిక కావడమే కాకుండా ఇంగ్లాండ్ దేశంలోని బర్మింగ్ హెూమ్‌లో సోమవారం ఆస్ట్రేలియా జట్టుతో తలపడిన భారత జట్టు విజయం సాధించినట్లు తెలిపారు. అందులో దీపిక అల్‌రౌండర్ ప్రతిభ కనబరచి జట్టు విజయానికి దిక్సూచిగా మారారన్నారు. ఆయన దీపికకు ఫోన ద్వారా అభినందనలు తెలిపారు. అలాగే నియోజకవర్గ ప్రజలు దీపికను అభినందించారు.

# రాఖీ పండుగను చిన్నారులతో జరుపుకున్న మోదీ

ఢిల్లీ : రక్షాబంధన్ ప్రత్యేకత, ఆనందం ప్రధాని మోదీ నివాసంలో కనిపించింది. అన్నా చెల్లెళ్ల ప్రేమకు, అక్కా తమ్ముళ్ల ఆప్యాయత, అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ పండుగ వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది రెండు రోజుల పాటు వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ద్వారా రక్షాబంధన్ ప్రత్యేక సందర్భంగా దేశప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నివాసంలో ప్రధాని మోదీ రక్షా బంధన్ పండుగను జరుపుకున్నారు. ఈ పండుగ సందర్భంగా ప్రధాని మోదీకి పలు పాఠశాలల బాలికలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

చిన్నారులంతా ప్రధాని మోదీకి రాఖీ కట్టి, ఆయనతో కలిసి ఫొటోలు కూడా దిగారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిల్లలతో చాలా సంతోషంగా కనిపించారు. దీంతో పాటు చిన్నారులు కూడా ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎంతో ఉత్సాహం కనబర్చారు.





చంద్రయాన్-3 మిషన్ విజయవంతం, తదితర అంశాలపై వారితో మాట్లాడుతూ.. ఆనందంగా గడిపారు. పిల్లలు కూడా ప్రధానమంత్రికి అనేక పద్యాలు వినిపించి సరదాగా గడిపారు.
ఈ సందర్భంగా ప్రధాని మోదీ చిన్నారులను ఆశీర్వదించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో పనులతో బిజీగా ఉన్నప్పటికీ ప్రధాని మోదీ పిల్లలతో రక్షాబంధన్ జరుపుకోవడం పట్ల సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

## అయ్యో.. పాపం చిరుత పులి

మధ్యప్రదేశ్ : చిరుత పులిని చూస్తేనే ఎంతటి ధైర్యవంతులకైనా గుండెలు జారిపోతాయనేది జగమేరిగిన సత్యం..కానీ అనారోగ్యానికి గురై, ఇబ్బంది పడుతున్న చిరుత మధ్యప్రదేశ్‌లోని దేవాస్ జిల్లాలోని ఇక్లేరా గ్రామంలోకి వచ్చింది. ఆ గ్రామంలోని కొందరు ఆ చిరుతను చూసి ముందు భయపడ్డారు. కానీ అది ఎంతకీ వారిపై దాడి చేయకపోయేసరికి

ఎంతటి పిరికివాడికైనా ధైర్యం వస్తుంది కదా.. దగ్గరకు వెళ్లి చిరుత పులిని పిల్లిలా ట్రీట్ చేశారు.
అంతటితో ఆగక చిరుత పులి మీదకు ఎక్కి స్వారీ చేస్తూ, సెల్ఫీలు దిగుతూ ఫోజు లిచ్చారు.



అనారోగ్యంతో ఉన్న ఒక వన్య ప్రాణి విషయంలో ఇలా ప్రవర్తించిన ఈ గ్రామ స్తుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమ య్యాయి. మృగం ఆ చిరుత కాదని, అక్కడ చిరుతతో అలా అమా నుషంగా ప్రవర్తించిన మనుషులే మృగాలని నెటిజన్లు మండి పడుతున్నారు.

## లాంచ్ రిహార్సల్స్ పూర్తి చేసుకున్న ఆదిత్య-ఎల్1 : ఇస్రో

న్యూఢిల్లీ : సూర్యుడి అధ్యయనం కోసం చేపట్టే ఆదిత్య-ఎల్1 మిషన్ ప్రయోగం కోసం సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. పీఎస్ఎల్వీ సీ 57 రాకెట్ ద్వారా అదిత్యను నింగిలోకి పంప నున్నారు. అయితే ఆ మిషన్ లాంచింగ్‌కు ముందు చేపట్టే రిహార్సల్స్ అన్నీ పూర్తి అయినట్లు ఇవాళ ఇస్రో తన ట్వీట్‌లో తెలిపింది. ఆదిత్య-ఎల్1 మిషన్‌కు చెందిన అన్ని వెహికల్ ఇంటర్నల్ చెక్స్‌ను పూర్తి చేసినట్లు కూడా ఇస్రో చెప్పింది. ఆదిత్య-ఎల్1 స్పేస్‌క్రాఫ్ట్‌కు చెందిన కొన్ని ఫోటోలను ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్‌లో పబ్లిష్ చేసింది.

సెప్టెంబర్ 2వ తేదీన ఉదయం 11.50 నిమిషాలకు ఆదిత్య-ఎల్1 నింగిలోకి వెళ్లనున్న విషయం తెలిసిందే. ర్యుడి-భూమి కక్ష్యలోని లగరేంజ్ పాయింట్(ఎల్-1) వద్ద ఆ స్పేస్‌క్రాఫ్ట్‌ను ఉంచుతారు. ఆ పాయింట్ భూమికి దాదాపు 1.5 మిలియన్ల కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఎల్-1 పాయింట్‌లో శాటిలైట్‌ను నిలపడం వల్ల.. సూర్యుడిని నిరంతరం చూసే అవకాశం ఉంటుందని ఇస్రో ఓ ప్రకటనలో చెప్పింది.

ఆదిత్య ఎల్1 స్పేస్‌క్రాఫ్ట్‌లో మొత్తం ఏడు పేలోడ్స్ ఉన్నాయి. ఫోటోస్పియర్, క్రోమోస్పియర్, సూర్యుడి బహ్యాభాగం, సూర్యుడి



కేంద్రకం కరోనాతో పాటు ఇతర ప్రాంతాలను స్టడీ చేయనున్నారు. ఎలక్ట్రోమ్యాగ్నటిక్, పార్టికల్, మ్యాగ్నటిక్ ఫీల్డ్ డిటెక్టర్లతో ఈ స్టడీ చేపడుతారు. ఎల్1 పాయింట్ నుంచి నాలుగు పేలోడ్స్ నేరుగా సూర్యున్ని వీక్షించనున్నాయి. ఇక మిగితా మూడు పేలోడ్స్ మాత్రం ఆ పాయింట్ వద్ద ఉన్న పదార్థాలను స్టడీ చేయనున్నాయి. ఈ పేలోడ్స్ వల్ల సౌర వ్యవస్థకు చెందిన కీలకమైన శాస్త్రీయ సమాచారం దొరుకుతుందని భావిస్తున్నారు.

## ఫుడ్ ఫ్యాక్టరీలో విషయువు లీకై..

### - ఐదుగురు కార్మికుల మృత్యువాత..!



మధ్యప్రదేశ్ : మొరేనా జిల్లాలో ఓ ఫ్యాక్టరీలో విషవాయువు లీకై ఐదుగురు కార్మికులు మృతి చెందారు. సాక్షి ఫుడ్ ప్రొడక్ట్స్‌కు చెందిన ఫ్యాక్టరీలో ఈ ప్రమా దం చోటు చేసుకున్నది. ప్రమాదం జరిగిన సమయంలో పెద్ద ఎత్తున కూలీలు కర్మా గారంలో పని చేస్తున్నారు. సమా చారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘ టనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఫ్యాక్టరీని ఖాళీ చేయించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకొని ఆసు పత్రికి తరలించారు. ఆ ఫ్యాక్టరీ మొరేనా జిల్లాలోని జరేరువా ప్రాంతంలో ఉన్నది. అయితే, ఫ్యాక్టరీలోని ట్యాంకును శుభ్రం చేసేందుకు ఇద్దరు కూలీలు మొదట అందులోకి దిగారని తోటి కార్మికులు తెలిపారు. శుభ్రం చేస్తున్న సమయంలో విషవాయువు లీకై ముగ్గురు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు.

అక్కడే ఉన్న మరో ఇద్దరు కార్మికులు వారిని కాపాడేం దుకు ట్యాంకులోకి దిగారు. వారు సైతం విషవాయును పీల్చడంతో మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు సోదరులు ఉన్నారు. ఈ ఫ్యాక్టరీలో చెర్రీలను చేస్తు న్నట్లు అధి కారులు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తమ్ముడికి కిడ్నీ దానం చేసిన అక్క..

## - ఇది కదా రక్షా'బంధం'

ఛత్తీస్‌గఢ్ : రాఖీ పౌర్ణమి రోజు అన్న, తమ్ముళ్లకు రాఖీలు కట్టి.. వారి నుంచి బహుమతులు పొందడం ఆనవాయితీ. అయితే ఓ అక్క మాత్రం.. తమ్ముడికి రాఖీ కట్టి, విలువ కట్టలేని బహుమతిని అందించేందుకు సిద్ధమైంది. గత కొన్ని నెలలుగా కిడ్నీ సంబంధ వ్యాధులతో బాధపడుతున్న తన తమ్ముడికి కిడ్నీ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. దీంతో మరికొన్ని రోజుల్లో ఆపరేషన్ నిర్వహించి.. అక్క కిడ్నీని తీసి.. తమ్ముడికి అమర్చనున్నారు. దీంతో ఆపరేషన్‌కు ముందే తమ్ముడికి రాఖీ కట్టి.. ఆ అక్క ఆపరేషన్‌కు సిద్ధమైంది.

ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌కు చెందిన 48 ఏళ్ల ఓం ప్రకాశ్ ధంగర్.. కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధ పడుతున్నాడు. ఓం ప్రకాశ్ ధంగర్ ఒక కిడ్నీ 80 శాతం పాడైంది. మరో కిడ్నీ 90 శాతం పనిచేయకుండా పోయింది. ఈ క్రమంలోనవే అతనికి కిడ్నీ మార్చాలంటూ వైద్యులు సూచించారు. ఈ క్రమంలోని ఓం ప్రకాశ్ ధంగర్ అక్క షీలాబాయ్ పాల్ కిడ్నీ.. అతని కిడ్నీతో సరిపోలింది. దీంతో తమ్ముడు ఓం ప్రకాశ్ ధంగర్‌కు కిడ్నీ ఇచ్చేందుకు షీలాబాయ్ పాల్ ముందుకు వచ్చింది. వచ్చే నెల 3 వ తేదీన వీరికి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీని వైద్యులు నిర్వహించనున్నారు. గుజరాత్‌లోని నడియాడ్‌లోని ఓ ఆస్పత్రిలో ఈ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీని చేయనున్నారు.

ఓం ప్రకాశ్ ధంగర్ గతేడాది మే నెల నుంచి కిడ్నీ సంబంధిత వ్యాధులతో తీవ్ర అవస్థ పడుతున్నారు. ఈ క్రమంలోనే రెగ్యులర్‌గా డయాలసిస్ కూడా చేసుకుంటున్నారు. అయినప్పటికీ రెండు కిడ్నీలు దాదాపుగా పూర్తిగా చెడిపోవడంతో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేయాలని డాక్టర్లు సూచించారు. ఇందులో భాగంగానే ఓం ప్రకాశ్ ధంగర్‌కు సరిపోయే కిడ్నీ దాతల కోసం



వెతికారు. అయితే ఆయన అక్క షీలాబాయ్ పాల్ కిడ్నీ సరిగ్గా సరిపోతుందని డాక్టర్లు గుర్తించారు. ఈ విషయం తెలియగానే షీలాబాయ్ పాల్.. తన కిడ్నీని తమ్ముడికి ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. ఆమె రాయ్‌పూర్‌లోని టిక్రాపారా ప్రాంతంలో నివసిస్తుంది. ఆమెకు అన్ని రకాల టెస్టులు నిర్వహించిన తర్వాత షీలాబాయ్ పాల్ కిడ్నీ.. ఓం ప్రకాశ్ ధంగర్‌కు కరెక్టుగా సరిపోతుందని డాక్టర్లు చెప్పారు.

దీంతో వారు ఈ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్ కోసం ఇప్పటికే గుజరాత్‌లోని నడియాడ్‌లో ఉన్న ఆస్పత్రికి చేరుకున్నారు. సెప్టెంబరు 3 వ తేదీన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ ఉన్న నేపథ్యంలో రాఖీ పండగ సందర్భంగా తమ్ముడు ఓం ప్రకాశ్ ధంగర్‌కు అక్క షీలాబాయ్ పాల్ రాఖీ కట్టింది. తన తమ్ముడు ఆరోగ్యంగా కలకాలం జీవించాలని వేడుకుంది. తన తమ్ముడి కోసమే తాను ఈ కిడ్నీ దానం చేస్తున్నానని.. తనకు తన తమ్ముడు అంటే చాలా ఇష్టమని.. అతడు ఆరోగ్యంగా ఇంకా చాలా సంవత్సరాలు బతకాలని ఆకాంక్షించింది.

## సెప్టెంబర్ 1న ఐఎన్ఎస్ మహేంద్రగిరి యుద్ధ నౌక ప్రారంభం



న్యూఢిల్లీ: భారత నౌకాదళం అమ్ములపొదిలో మరో యుద్ధ నౌక చేరనున్నది. ఐఎన్ఎస్ మహేంద్రగిరి సెప్టెంబర్ 1న జలప్రవేశం చేయనున్నది. ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ భార్య సుదేష్ ధంఖర్ ముంబైలోని మజాగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్‌లో దీనిని ప్రారంభించనున్నారు. ఇండియన్ నేవీ ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిపింది. భారత నౌకాదళ స్వావలంబన, దేశం సాధించిన అద్భుతమైన పురోగతికి యుద్ధ నౌక మహేంద్రగిరి లాంచ్ నిదర్శనమని అందులో పేర్కొంది. అడ్వాన్స్ వెపన్స్, సెన్సార్లు, ప్లామ్‌ఫామ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ వంటి అభివృద్ధి చెందిన వ్యవస్థలు ఈ ఆధునాతన యుద్ధ నౌకలో ఉంటాయని వెల్లడించింది.

కాగా, ప్రాజెక్ట్ 17ఏ (శివాలిక్ క్లాస్ ఫ్రిగేట్)లో భాగంగా ముంబైలోని మజాగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్‌లో నాలుగు, కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్‌లో మిగతా 13 యుద్ధ నౌకలను నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకు నిర్మించిన స్టెల్త్ ఫ్రిగేట్‌లో మహేంద్రగిరి ఏడవది. దీనికి ముందు నిర్మించిన ఆరవ యుద్ధనౌక వింద్యాగిరిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆగస్ట్ 17న ప్రారంభించారు.

## దక్షిణాఫ్రికాలో ఘనంగా గిడుగు జయంతి



గిడుగు వెంకటరామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని దక్షిణాఫ్రికాలో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా, ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా, సౌత్ ఆఫ్రికా తెలుగు కమ్యూనిటీ సంయుక్తంగా నిర్వహించిన ఉత్సవాలకు తెలుగు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తెలుగు భాష ఔన్నత్యం, అవసరం తెలిసేలా వ్యాస రచన, పద్యాలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. దక్షిణాఫ్రికాలో తెలుగు భాషాసాహిత్యాల అభివృద్ధికి,వ్యాప్తికి విశేష కృషి చేస్తున్న రాపోలు సీతారామరాజును సన్మానించారు. సీతారామరాజు మాట్లాడుతూ తెలుగు భాషావ్యాప్తికి తన వంతు ప్రయత్నం శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. తల్లిదండ్రులు మాతృభాష తెలుగును పిల్లలకు నేర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా అన్ని సంఘాల ప్రతినిధులు తెలుగు భాష గొప్పదనాన్ని గుర్తుచేసుకున్నారు. రాబోయే రోజుల్లో భాషాపరమైన కార్యక్రమాలు విరివిగా చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జయప్రకాశ్ కుప్పు రాజు, తాక్యూరి శ్రీనివాస్, గరిశె కృష్ణారెడ్డి, శ్రీరాముల గుమ్మడి, బందారు మురళి, నాని నిర్మల్, యెలిగేటి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకను చంపిన కేసులో రెండేళ్ల జైలు శిక్ష



ఒళ్లు స్వాధీనం తప్పేంతవరకు మందుకొట్టి అమాయక ప్రాణిని మాటల్లో చెప్పలేని హింసతో హతమార్చిన కేసులో ఇద్దరు మహిళలను కోర్టు జైల్లోకి నెట్టింది. మనిషులెవరూ ఇంతటి ఘోరానికి పాల్పడరని, వారిని కఠినంగా శిక్షించాల్సిందేనని స్పష్టం చేసింది. ఇంగ్లాండులోని కార్లిజల్ కోర్టు మంగళవారం ఈ తీర్పువెలువరించింది. ట్రేసి డిక్సన్(47), నికోలా బ్రాడ్లే(35) అనే మహిళలు గత ఏడాది జూలైలో ఓ పెంపుడు చిలకను చంపేశారు. మద్యం మైకంలో పిచ్చెత్తి అమానుషానికి పాల్పడ్డారు. తమ స్నేహితుడు, మాజీ సైనికుడు అయిన పాల్ క్రూక్స్ దగ్గరున్న స్పార్కీ అనే 'ఆఫ్రికన్ గ్రే' జాతి చిలుకను యమదూతల్లా హింసించారు. క్రూక్స్ ఇంటికి వెళ్లి అతుడు నిద్రపోతుండగా చిలుకపై ఓవెన్ క్లీనర్ స్ప్రే చేశారు. అంతటితో ఊరుకోకుండా గ్లాస్ పెయింట్‌లో ముంచిలేపారు. మెడ విరిచి, వాషింగ్ మిషన్‌లో పడేశారు. దాన్ని పెంపుడు కుక్కకు తినిపించడానికి ప్రయత్నించారు. నిద్ర లేచిన క్రూక్స్ జరిగిన ఘోరం చూసి విలవిల్లాడుతూ కేసు పెట్టాడు. స్పార్కీ ఇంగ్లండ్ జాతీయ గీతంతో ఎన్నో పాటలు పాడుతూ ముద్దుముద్దుగా మాట్లాడేదని క్రూక్స్ చెప్పాడు. విచారణంలో ట్రేసీ, నికోలా ఒకరిమీద ఒకరు తప్పు నీదంటే నీదని ఆరోపించుకున్నారు. కేసును విచారించిన కోర్టు ఇద్దరికీ 25 నెలల జైలు శిక్ష వేయడంతో పాటు వారు బతికి ఉన్నంతవరకు ఏ జంతువునూ, పక్షినీ పెంచుకోకూడదని ఆదేశాలు జారీ చేసింది.

## గాబన్‌లోని సైనిక అధికారులు తిరుగుబాటు

### - అధ్యక్షుడిని గృహనిర్బంధం



ఆఫ్రికాలోని ఇంధన సంపన్న దేశం గాబన్ సైనిక తిరుగుబాటుకు దిగారు. అధ్యక్షుడు అలీ బొంగో ఒండింబా తాజా ఎన్నిక చెల్లదంటూ అన్ని అధికారాలను తమ చేతుల్లోకి తీసుకున్నారు.

అధ్యక్షుడిని గృహ నిర్బంధంలో ఉంచి ఆయన తనయుడిని రాజద్రోహం కేసులో అరెస్టు చేశారు. అన్ని రిపబ్లిక్ సంస్థలను, ఎన్నికల ఫలితాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటిస్తూ సరిహద్దులను తమ అధీనంలోకి తీసుకున్నారు.

# జో బైడెన్‌పై.. ట్రంప్ కీలక వ్యాఖ్యలు..!



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. బైడెన్కి పూర్తిగా మతి భ్రమించిందని ట్రంప్ విమర్శించారు. అధ్యక్షుడు జో బైడెను మతి భ్రమించిందని.. ఆయన చర్యల కారణంగా భవిష్యత్తులో మూడో ప్రపంచ యుద్ధం సంభవించినా ఆశ్చర్యంలేదంటూ వ్యాఖ్యానించారు. "దేశానికి రక్షణ కవచంలా ఉండే సరిహద్దుల విషయంలో బైడెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సరిహద్దుల వద్ద ఎలాంటి రక్షణ గోడ లేకపోవడం వల్ల దేశం ప్రమాదంలో పడే అవకాశాలున్నాయి. అంతేకాకుండా డిపార్ట్మెంట్ ఆఫ్ జస్టిస్, ఎఫ్బీఐ అంశంలోనూ.. అదేవిధంగా ఆయుధాల సమీకరణలో బైడెన్ చర్యలు దేశ భవిష్యత్తుకు హాని కలిగిస్తాయి. బైడెన్ అనాలోచిత నిర్ణయాలు, చర్యలు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయవచ్చు. ఆయన మానసిక పరిస్థితి ద్వారా విపత్తు సంభవించవచ్చు" అంటూ బైడెన్పై విమర్శలు గుప్పించారు.

గత కొన్నాళ్లుగా ట్రంప్ను హ్యాష్మనీ, ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులు చుట్టుముట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జార్జియాలోని ఫుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి 20 నిమిషాలు జైలు శిక్ష కూడా అనుభవించారు. పోలీసు రికార్డుల కోసం ఆయన ఫొటో (మగ్ట్) కూడా తీశారు. అనంతరం పూచీకత్తుపై విడుదలయ్యారు. అమెరికా చరిత్రలోనే మగ్షాట్ తీయించుకొన్న తొలి మాజీ అధ్యక్షుడిగా ఆయన నిలిచారు.

# పుతిన్.. అరెస్టు వారెంట్ తర్వాత తొలిసారిగా విదేశీ పర్యటన



మాస్కో: రష్యా అధ్యక్షుడు పుతిన్ ఎట్టకేలకు విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది అక్టోబరులో ఆయన చైనాలో పర్యటించనున్నట్లు.. బీజింగ్ జరిగే బెల్ట్ అండ్ రోడ్ సదస్సుకు ఆయన హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకు గానూ పుతిన్‌పై ఐసీసీ అరెస్టు వారెంట్ జారీ చేసిన తర్వాత ఆయన చేస్తున్న తొలి విదేశీ పర్యటన ఇదే. అక్టోబరులో జరిగే బెల్ట్ అండ్ రోడ్ సదస్సుకు హాజరుకావాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పుతిన్‌ను ఆహ్వానించారు. ఇప్పటికే పుతిన్ చైనా పర్యటన కోసం క్రెమ్లిన్ షెడ్యూల్ను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. గత ఏడాదికి పైగా ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను సాగిస్తున్న నేపథ్యంలో పుతిన్‌పై అనేక కేసులు నమోదయ్యాయి. ఉక్రెయిన్లోని పిల్లలను రష్యా అపహరించుకు పోయిందన్న ఆరోపణలపై ఈ ఏడాది మార్చిలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీ చేసింది. అంటే, ఐసీసీలో సభ్యత్వం ఉన్న దేశాల్లో ఆయన కన్పిస్తే అరెస్టు చేయాల్సి ఉంటుందని, అప్పటి నుంచి ఆయన రష్యా అంతర్జాతీయ సరిహద్దులు దాటలేదు. ఈ నేపథ్యంలో అరెస్టు ముప్పుతో ఇటీవల జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన హాజరుకాలేదు. ఇక, సెప్టెంబరులో భారత్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే జి-20 దేశాధినేతల సమావేశానికి హాజరుకానని ఇప్పటికే వెల్లడించారు.

# రష్యాపై డ్రోన్ల దాడి.. నాలుగు విమానాలు ధ్వంసం



రష్యాపై డ్రోన్ల దాడి.. రష్యాలోని 6 ప్రాంతాలపై బుధవారం తెల్లవారుజామున వరుస డ్రోన్ దాడులు జరిగాయి. పశ్చిమ పోస్కోవ్ ప్రాంతంలోని విమానాశ్రయం లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. ఈ దాడిలో నాలుగు రవాణా విమానాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాజధాని మాస్కో శివారు ప్రాంతాల్లోనూ చిన్నచిన్న బాంబులు వేశాయి. రష్యా వాయుసేన వెంటనే అప్రమత్తమై డ్రోన్లను కుప్పకూల్చింది. వాటిని ఉక్రెయినే పంపిదని రష్యా అధికారులు ఆరోపిస్తున్నాయి. దాడిలో నాలుగు ఇష్యూజిన్-7 విమానాలను నష్టపోయామని, ఎవరూ చనిపోలేదని పోస్కోవ్ గవర్నర్ మిఖాయిల్ వెడెర్నికోవ్ తెలిపారు. పోస్కోవ్ నగరం సరిహద్దుకు 600 కి.మీల దూరంలో ఉండడంతో ఆ దేశమే దాడి చేసినట్లు రష్యా భగ్గుమంటోంది. పోస్కోవ్, ఓర్యోల్, బ్రియాంక్, రాయాజోవ్, కలూగా తదితర ప్రాంతాల్లో డ్రోన్లు దాడులు చేశాయి. 18 నెలల యుద్ధ కాలంలో రష్యా గడ్డంపై జరిగిన డ్రోన్ల దాడిలో ఇదే అతిపెద్దది. యుద్ధం మొదలయ్యాక ఉక్రెయిన్ మాస్కో సహ పలు నగరాలపై డ్రోన్లను పంపిందని రష్యా అంటోంది. ఉక్రెయిన్‌లో పోరాడుతున్న రష్యా బలగాలపైనా ఉక్రెయిన్ భీకర డ్రోన్ల దాడులు చేసి వందల మంది సైనికులు హతమార్చింది.

# సరిహద్దు సమీపంలో.. చైనా బంకర్లు, సొరంగాలు..!




బీజింగ్: జిత్తుల మారి చైనా ఎప్పటికప్పుడు తన వక్రబుద్ధిని బయటపెట్టుకుంటూనే ఉంటుంది. అప్పటికప్పుడు శాంతిచర్చలు నడుపుతుంది.. వెంటనే వెన్నుపోటు పొడుస్తుంటుంది. ఇటీవల బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్లు సమావేశమయ్యారు. ఇది మాత్రమే కాదు, కొంతకాలం క్రితం సరిహద్దు సమస్యకు సంబంధించి 19 రౌండ్ల కమాండర్ స్థాయి చర్చ జరిగింది. కొన్ని రోజుల తర్వాత చైనా ఢిల్లీలో జరిగే జీ-20 సదస్సుకు హాజరు కానుంది. కాగా, మాక్సర్ టెక్నాలజీస్ శాటిలైట్ ఇమేజ్ ద్వారా చైనా కొత్త కుట్ర బయటపడింది. ఇటీవల, చైనా కొత్త 'మ్యాప్' వెలుగులోకి వచ్చింది. ఇప్పుడు బీజింగ్ అక్సాయ్ చిన్ బంకర్లు, సొరంగాల నిర్మాణాన్ని వేగవంతం చేసినట్లు ఉపగ్రహ చిత్రాలు వెల్లడించాయి. అక్సాయ్ చిన్ అనేది 1962 ఇండో-చైనా యుద్ధంలో చైనా ఆక్రమించిన భాగం. వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసి) నుండి 70 కి.మీ దూరంలోని అక్సాయ్ చిన్ ప్రాంతంలో నిర్మాణం జరుగుతున్నట్లు ఉపగ్రహ చిత్రాలు చూపిస్తున్నాయి. ఉపగ్రహ చిత్రం 6 డిసెంబర్ 2021 - 18 ఆగస్టు 2023 మధ్య, చైనా మూడు ప్రదేశాలలో బంకర్లను, మరో మూడు ప్రదేశాలలో టన్నెలింగ్ కార్యకలాపాలను నిర్మించిందని చూపిస్తుంది. మొత్తం ఆరు ప్రదేశాలు దాదాపు 15 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నాయి. కొత్త రన్వేలు, విమానాల కోసం స్థావరాలు, సైనిక కార్యకలాపాల భవనాలను నిర్మించడం ద్వారా చైనా వైమానిక స్థావరాన్ని విస్తరించిందని మేలో ముందుగా వెల్లడైంది. ఉత్తర లడఖ్, డెప్సాంగ్ మైదానాలకు 70 కిలోమీటర్ల దూరంలో చైనా సైన్యం సైనికులు, ఆయుధాల కోసం అనేక బంకర్లను నిర్మించడానికి నది వెంబడి ఉన్న ఒక కొండపై సొరంగాలు, షాఫ్టను తయారు చేయడం ప్రారంభించింది. ఈ ఉపగ్రహంలో గుర్తించబడిన ప్రదేశం చైనాచే ఆక్రమించబడిన, చారిత్రాత్మకంగా భారతదేశంలో భాగమైన అక్సాయ్ చిన్ లోని వాస్తవ నియంత్రణ రేఖకు తూర్పున ఉంది.

# ధనిక సీఎం ఎంపీలు పార్టీ

## దేశంలోనే డబ్బున్న బడా నేతలు జగన్ & కో

### రాజ్యసభ సభ్యుల్లో దేశంలోనే రెండో ధనిక ఎంపీగా నిలిచిన వైకాపా ఎంపీ

**రాజ్యసభ సభ్యుల్లో అత్యధిక ధనవంతులు పార్థసారథిరెడ్డి, అయోధ్యరామిరెడ్డి**

- 225 మంది ఆస్తుల విలువలో వీరిద్దరిదే 43.25 శాతం
- భారాస, వైకాపా సభ్యుల సంపద విలువలో 86.02 శాతం వీరిదే
- ఏడీఆర్ అధ్యయనం వెల్లడి

ప్రాతినిధ్యం వహిస్తున్న 233 మంది సభ్యుల్లో 225 మంది అఫిడవిట్లను పరిశీలించి ఏడీఆర్ సంస్థ ఈ వివరాలు వెల్లడించింది. రాజ్యసభలో అతిపెద్ద పార్టీలుగా ఉన్న భాజపా (85) కాంగ్రెస్ (30)లకు చెందిన 115 మంది సభ్యుల మొత్తం ఆస్తుల విలువ రూ 4,128 కోట్లయితే, భారాస (7), వైకాపా (9)లకు చెందిన 16 మంది సభ్యుల ఆస్తి విలువ రూ 9,15



ఆళ్ల అయోధ్య రామిరెడ్డి ఆస్తుల విలువ

# ₹.2577 CR.

ఒక్క ఏడాది సంపాదన రూ.279 కోట్లు

